AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
మంగళవారం 8, ఏప్రిల్ 2025
సంపుటి : 15
సంచిక : 166
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



## కంచ గచ్చిబౌలి భూవివాదంపై 24కు విచారణ వాయిదా

వార్త 2లో

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

- కంచె గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ
- పోలీసులను ఆదేశించిన డిప్యూటీ సిఎం భట్టి
- టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది.



వార్త 2లో





వార్త 2లో

## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యూలేట్ చేయలేదు

కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు.

# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

- పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలు
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల



వార్త 2లో



## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

వార్త 2లో

- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కగూటి పక్షులే
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు.



## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

వార్త 2లో

వార్త 4లో



## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

## ఆర్టీసీలో మరో మారు సమ్మె సైరన్

**మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె**

**టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఎసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది.



## నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

వార్త 2లో

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్

# కంచ గచ్చిబౌలి భూవివాదంపై 24కు విచారణ వాయిదా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యూలేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యూలేట్ చేయలేదు

### మన్నె క్రిశాంక్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. జింకలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చాయి.. ఇళ్లలోకి ఎందుకు వెళ్లాయి.. అవన్నీ వీడియోలు ఉన్నాయని క్రిశాంత్ తెలిపారు. అక్కడ జింకలు లేవు, నక్కలు ఉన్నాయని అంటున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల్లోకి ఎవరూ రావవద్దని ఆంక్షలు పెట్టారని.. ఇప్పుడు ఏఐతో వీడియోలు సృష్టించారని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. నిజంగానే అక్కడ జింకలు, నెమ్మళ్లు ఉన్నాయని జాతీయ స్థాయిలో నిరూపితమైందని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తనపై నాలుగు కేసులు పెట్టిందని విమర్శించారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. వీటికి కారణం ఎవరైనా వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ జింకలు లేవని అందరితో వీడియోలు పెట్టిస్తున్నారని.. ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చి రీల్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు.

## నూతన ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం

### మరో రోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

### గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు

### పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది.

# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

### పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ


### పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలు

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారామచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.



# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

### పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు

### తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి

### దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి

### బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కగూటి పక్షులే

### కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటీఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిండని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలిసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

### కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

### హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

### పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి

### టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే పక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# మాతా శిశు మరణాలు లేకుండా చూడాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేటలో నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్యతిథి గా వచ్చిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా, సాంబశివరావు మాట్లాడుతూ 2025 సంవత్సరం థీమ్ "ఆరోగ్యకర ఆరంభాలు... ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదాముతో ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తు ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపినారు. తల్లి బిడ్డల ఆరోగ్యం పైన వ్యక్తులు, కుటుంబాలు, నైతిక బాధ్యతతో ప్రవర్తించి మానవజాతి మనగలకు మార్గాలు వేయాలని తెలిపినారు . మాతృ ,శిశు మరణాలు లేకుండా చూడాలని కోరినారు . సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు తల్లి నవజాత శిశువుల ఆరోగ్యానికి ప్రాముఖ్యత, ఆరోగ్య చక్రం పైన అవగాహన, సామాజిక ఆర్థిక అభివృద్ధి కొరకు అవగాహన కలిగించడం, సమానత్వం, సమన్యాయం ,సమాన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ వ్యవస్థను బలోపితం చేయడం మనందరి ధర్మముగా భావించి భావితరాలకు మార్గం వేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారి డాక్టర్ భారత్ కుమార్,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,సి ఓ కోర్నేలు,నాగరాజు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర దేశాయిపేట సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధినగర్‌లో పిఎసిఎస్ పిల్లలమర్రి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సూర్యాపేట, అక్షర ప్రతినిధి:**

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట రూరల్ మండలం గాంధినగర్ నందు పిఎసిఎస్ పిల్లలమర్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నికి సోమవారం నాడు సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి సూర్యాపేట మండలంలో 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ప్రాథమికవ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలు, ఐకెపి ఆధ్వర్యంలో 23 కేంద్రాలు, మెప్మా ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలు మొత్తం 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన తరువాత 48 గంటలలో రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రవాణా చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేసవికాలం కాబట్టి తేమశాతం తక్కువగానే వుంటుందని, ఒక వేళ అకాల వర్షాలు వచ్చినప్పటికి ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేయాలని రైసు మిల్లర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్, ఎఎవొ స్వాతి, పిఎసిఎస్సి,సిబ్బందివెంకటేశ్వర్లు, నాగరాజు, నవకాంత్, వీరయ్య , రైతులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు

### ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది

### నరసింహ .ఎస్పి



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

రైతులు రోడ్లపై ధాన్యము ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోయడం ప్రమాదకరమని ఎవరు కూడా రోడ్లపైధాన్యాన్నిఆరబోయవద్దని జిల్లాఎస్పీనరసింహ, అన్నారు.ధాన్యంఆరబోయడంవల్లవాహనదారులుగమనించకప్రమాదాలబారినపడుతున్నారు అన్నారు. కావున రైతులు గమనించి సహకరించాలి అన్నారు. గత సంవత్సరం యువకుడు ద్విచక్ర వాహనం పై రాత్రి సమయంలో చివ్వెంల నుండి వట్టిఖమ్మంపాహడ్ వైపు వెళుతుండగా రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం గమనించక ప్రమాదానికిగురైఒకరుమరణించారు, తుంగతుర్తి పరిధిలో వెలుగుపల్లి స్టేజి వద్ద ఆరబోసిన ధాన్యం కప్పను గమనించక రాత్రి సమయంలో ద్విచక్ర వహనదారుడు ప్రమాదానికిగురై ఒకరుమరణించారు. సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల వద్ద కూడా ఇలాంటి ప్రమాదానికి గురై వ్యక్తి చనిపోయారు అని ఎస్పి గారు గుర్తు చేశారు. కొన్ని ప్రమాదాల్లోవ్యక్తులు గాయాలపాలయ్యారుఅన్నారు.ధాన్యం అరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవద్దు అని కోరారు, కావున రైతులు గమనించి రోడ్లపై ధాన్యం. ఆరబోయవద్దు అని విజ్ఞప్తి చేశారు. పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలి అన్నారు. పోలీసు అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి, రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# రామన్నపేటలో ఘనంగా బిజెపి ఆవిర్భవ వేడుకలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**





రామన్నపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సినియర్ నాయకులు మాజీ ఎంపిటిసి పిఎసిఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు మరియు కార్యకర్తలకు నాయకులకు పార్టీ అభిమానులకు పార్టీ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు.అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. సమగ్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చు దిద్దుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య కటుకూరి బిక్షపతి సింధం లింగయ్య కూనూరు సుధాకర్ యాదాసు లక్ష్మణ్ కొడారి వెంకటేష్ యాదవ్ రాజన్నగారి రమేష్ డోగిపర్తి భాస్కర్ కడగంచి జంగయ్య నకిరేకంటి సుదర్శన్ మన్నెం పద్మా రెడ్డి గంజి రామ లక్ష్మయ్య మిరియాల శ్యాంసుందర్ గొరిగే బీరప్ప మోటి బీరప్ప రుద్రా గణేష్ గుండాల అంజయ్య గుంటోజు కృష్ణమాచారి బూడిద కిరణ్ సురివి హరిబాబు కర్నాటి నరేష్ నేత వడ్డేపల్లి శ్రీనివాస్ పొట్లపల్లి మురళి క్యాస సత్యనారాయణ కట్కూరి అరవింద్ కే.వేణుమాధవ్ బర్ల సాయికుమార్ బోడ యాదగిరి గోరిగే బాలకృష్ణ నకిరేకంటి రవి,వంగాల లక్ష్మణ్ గర్దాసు నాగేష్ పడాల చంద్రయ్య శ్రీరాములు జోగురమేష్ అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేకం



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీసీతా రామ చంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిపట్టాభిషేకమహొత్సవాన్ని మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు ధరూరీ రాఘవచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించి, భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా ఈ పట్టాభిషేక మహొత్సవాన్ని కన్నుల పండుగగానిర్వహించారు.కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, సురేఖ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిషేక మహొత్సవాన్ని భక్తులకు అర్చకులు వివరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రేమలత ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, హైమావతి, కోశాధికారి సోమ అశోక్, శోభ దంపతులు, కమిటీ సభ్యులు కర్నాటి రవి, కుక్కడపు శ్రీనివాసు,సోమ సుమన్,షీలా శంకర్ , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలి...!

### బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమం బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఘనంగా ప్రారంభమై డప్పు చప్పులతో... పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మహనీయులు డాక్టర్ భీమ్రావు బాబాసాహెబ్ అంబేద్కర్... రాసిన రాజ్యాంగం గురించి గల్లి గల్లిన తిరుగుతూ... ప్రజలకు వివరిస్తూ... చైతన్యవంతం చేయడం జరిగింది. అనంతరం బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, కార్యక్రమానికి ఇన్చార్జిగా వచ్చిన ఆగం రెడ్డితో కలిసి మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతి గొప్ప గ్రంథమైన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తుందని... బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే బిజెపి వారు పదవులను అనుభవిస్తున్నారు... అనే విషయం మరిచిపోవద్దని భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తే... మా ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సహించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి

### -వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. గత ఫిబ్రవరి 21వ తారీఖున వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమె పై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రివార్డు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని, లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీ కుటుంబాలతో ప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## శాలిగౌరారంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**శాలిగౌరారం ఏప్రిల్ 7 అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం ప్రాజెక్టు సమీపం లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయం లో ఆదివారం మధ్యరాత్రి సీతా రాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.ఆలయ ధర్మకర్తలు శేషం రత్నమాచార్యులు, శేషం రామచంద్రాచార్యులు, రఘునందనా చార్యులు, శ్రీకాంత చార్యుల వేద పండితుల సారధ్యం లో ఆగమ సాంప్రదాయం విధానం లోస్వామి వారి జగత్ కళ్యాణం చూడ ముచ్చటగా జరిగింది.అంతకు ముందు స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం శేషం నర్సింహాచార్యులు, జగన్ మోహనా చార్యుల ఆధ్వర్యంలో జరిగింది. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో చాడ హతీష్ రెడ్డి, చామల వెంకటరమణా రెడ్డి,చామల మహేందర్ రెడ్డి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి...!

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం రబి సీజన్ ను పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ప్రతి కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసే వరకు రెవెన్యూ వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షణ చేస్తూ... సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వా లన్నారు. రిజిస్టర్ లో ఏర్పాటు చేయాలని కేంద్రాలకు కావలసిన సామాగ్రిని సమకూర్చాలన్నారు.సంబంధిత అధికారులు కేంద్రాల ఏర్పాటుకు నివేదిక ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హథిరాం అధికారులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# వక్ఫ్ బిల్ టు నాగపూర్.. వివాదాల పరివార్!

## సంపాదకీయం...

**ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తర్వాత పదకొండేళ్లకు అంటే మార్చి30న నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని నరేంద్ర మోడీ సందర్శించటం జాతీయ స్థాయిలో కచ్చితమైన రాజకీయ సంకేతాలు ఇచ్చింది. ఔరంగజేబు సమాధికి సంబంధించి నాగపూర్‌లో అల్లర్లు జరగటం, పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు ఆమోదం, కాశీ మధుర మసీదు మందిర వివాదాలలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొనవచ్చునని దాని కీలక ద్వితీయ నాయకుడైన దత్తాత్రేయ హెూసబ్లే కాషాయ జెండా ఊపడం ఒక వరుస లోవే. త్వరలో జరిగే బీహార్, యుపి, గుజరాత్, బెంగాల్, కేరళ ఎన్నికలకు ముందు బిజెపి సంఘ పరివార్ హిందుత్వ ఎజెండాను ఉధృతం చేయబోతున్న సూచనలే. పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు మీద జరిగిన హెూరాహెూరీ పోరాటం ఒక విషయాన్ని స్పష్టం చేసింది. రాజ్యాంగం 25 నుంచి 28 అధికరణాల వరకు మత స్వేచ్ఛకు ఇస్తున్న ప్రాథమిక హక్కులపై దాడిగా ప్రతిపక్షాలు ఈ బిల్లును అభివర్ణించాయి. అయితే హెూం మంత్రి అమిత్ షా, బిల్లును ప్రతిపాదించిన న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు మాత్రం ఇదేదో పేద ముస్లింలకు మేలు చేయడానికి తెచ్చినట్టు గొప్పలు పోయారు కానీ వారి భాష, ఇచ్చిన ఉదాహరణలు చూస్తే రాజకీయ కోణం స్పష్టమవుతుంది.**

ఈ పార్లమెంటు భవనం కూడా వక్ఫ్ కిందకే వస్తుందని వారు వాదిస్తారని రిజుజు ముస్లింలను ఉద్దేశించి అన్నారు. చర్చను కాంగ్రెస్ వైపు మళ్ళించి 2014 ఎన్నికలకు ముందు ఆ పార్టీ వేలాది ఆస్తులను కట్టబెట్టిందని ఆరోపించారు. దేశ ఆస్తులను ముస్లింలకు అప్పగించడం జరుగుతోందన్న దురభిప్రాయాన్ని కలిగించి మతాల స్పర్ధగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం ఉపయోగిస్తున్న అస్త్రమే ఈ చట్ట సవరణ. ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు ఎవరైనా భారతీయు లేనన్న రాజ్యాంగ స్ఫూహను దెబ్బ తీసేలా ముస్లిం సంస్థల ఆస్తులు వశపరచుకోవటం పెద్ద విజయం లాగా చూపించటం ఎన్నికల లబ్ధి కోసమే. వక్ఫ్ బోర్డులోని 22 మంది సభ్యులలో నలుగురు ముస్లిమేతరులు ఉండాలని నిర్ణయించటం నిస్సందేహంగా వారి మత భావాలను దెబ్బతీసే అంశం అవుతుంది. ఒకవైపున తిరుపతిలో అన్య మత ఉద్యోగులను కూడా తొలగించాలంటున్న తీరుకు ఇది పూర్తి విరుద్ధం. దేవాలయాలను పూర్తిగా మత సంస్థలకు అప్పగించాలంటూ ఇటీవల విజయవాడలోనే భారీ సమీకరణ జరపటం కూడా చూశాం. రా జ్యాం గం మైనారిటీ మతాలకు ప్రత్యేక రక్షణ కల్పించడం, ప్రజా స్వామ్య వ్యవస్థ బాధ్యత గుర్తించడం, దేశ సమైక్యతను కాపాడుకోవడం కోసమే. కుల, మత, లింగ వివక్ష లేకుండా పౌరులందరూ సమాన హక్కులు కలిగి ఉండటం ప్రజాస్వామ్యం కనుక రక్షణలు ఎప్పుడూ తక్కువ సంఖ్యలో ఉన్న వారికే కల్పించబడతాయి. భారతదేశంలో హిందూ ముస్లిం ఐక్యత సామరస్యం భవిష్యత్తు భద్రతకు అత్యవసరమని అర క్షణమైనా మర్చిపోకూడదు.



### వక్ఫ్‌పై కేంద్రం భాష

2019లో బిజెపి రెండోసారి అధికారంలోకి రాగానే ఆర్టికల్ 370 అధికరణం రద్దుకు పాల్పడటం వెనుక ఏ వ్యూహం ఉందో మూడోసారి నెగ్గాక వక్ఫ్ మీద దాడి కేంద్రీకరించటం వెనకా అదే వుంది. ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీలు మాత్రమే కాక రెండు లౌకిక పక్షాలు కూడా దాన్ని బలపరచటం దురదృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా వైసిపి, అలాగే బిఆర్ఎస్ ఈ బిల్లుపై బిజెపి కి వ్యతిరేకంగా ఓటు చేయడం విశేషం. బిల్లు ఆమోదం పొందాక ఇది చారిత్రిక మూల మలుపు అని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కూడా అచ్చంగా అలాంటి ప్రకటన విడుదల చేయడం యాదృచ్ఛికం కాదు. తెలుగుదేశం పార్టీ తాము ఏవో సూచనలు చేశామంటూ కొన్ని సంకేతాలు ఇవ్వడానికి ప్రయత్నించినా వారు బేషరతుగా మద్దతు ఇవ్వడాన్ని దేశం గమనించింది. దక్షిణాది సీట్ల తగ్గింపు, ఈ బిల్లు రెండు విషయాల్లో వ్యవహరించిన దాన్నిబట్టి టిడిపి అధినేత చంద్రబాబు మోడీని ఏ మాత్రం వ్యతిరేకించరాదని నిర్ణయించుకున్నట్టు 'హిందూ' ప్రత్యేక వ్యాసమే ప్రచురించింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో వుంది గనక బిజెపి కన్నా దాన్ని ఎదుర్కోవటం కీలకమని భావిస్తున్న టిఆర్ఎస్ కూడా దీన్ని ఈ బిల్లు విషయంలో మాత్రం వ్యతిరేకించి ఓటేయడం మంచి విషయమే. ఇటీవల తిరుపతిలో జరిగిన పరిణామాలు, ఇప్పుడు పాస్టర్ ప్రవీణ్ మరణంపై సాగుతున్న వివాదం, విద్వేషపూరిత వ్యాఖ్యలు అన్నీ గమనిస్తే చాప కింద నీరులా తెలుగు రాష్ట్రాల్లోనూ మత రాజకీయాలు చొరబడుతున్న తీరు కళ్ళకు కడుతుంది. ఇక్కడ బిజెపి పెద్ద శక్తి కాకపోయినా వామపక్షాలు ఎక్కువ కేంద్రీకరిస్తున్నాయంటూ మాట్లాడే వాళ్లకు ఈ పరిణామాలే హెచ్చరికలవుతాయి. వక్ఫ్ బిల్లు గజెట్ అయ్యాక సుప్రీంకోర్టులో సవాలు చేస్తామంటున్న నేపథ్యం ఒకవైపుంటే అటు నుంచి మతపరమైన స్పందనలు ఎలా ఉంటాయో కూడా చూడాల్సిందే.

### నాగపూర్ నాటకాలు

మోడీ పర్యటన విషయానికి వస్తే ఆయన నాగపూర్‌లో మాధవ నేత్రాలయను ప్రారంభించటంతో పాటు ఆర్ఎస్ఎస్ మూల స్తంభాలైన హెగ్డేవార్, గోల్వాల్కర్‌ల స్మృతి చిహ్నాలను సందర్శించటం, వ్యూహాత్మకంగా నిర్ణయించుకున్న కార్యక్రమాలే. గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయి మాత్రమే వాటిని సందర్శించిన ప్రధానమంత్రి. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా బయలుదేరిన నేత అయినప్పటికీ నరేంద్ర మోడీ కూడా ఈ పదకొండేళ్లలో అక్కడికి వెళ్లిన దాఖలాలు అసలు లేవు. ఆయన వ్యక్తిగత నాయకత్వ శైలి సంఘ పరివార్ పెద్దలకు నచ్చలేదని కొన్ని కథనాలు ప్రచారంలోకి వచ్చాయి కానీ అదంతా పరివార్ పాచిక మాత్రమే. ఆర్ఎస్ఎస్ సాంస్కృతిక సంస్థ మాత్రమేనని, బిజెపి ప్రభుత్వ నిర్ణయాలతో సంబంధం లేదనే భ్రమను కొనసాగించే ఎత్తుగడ అది. మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆయన మంత్రివర్గం మొత్తం శాఖల వారీగా ఆర్ఎస్ఎస్ ముందు సమీక్షకు హాజరైంది. గత ఏడాది అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవ సంప్రోక్షణ కార్యక్రమానికి మోడీ తోపాటు ప్రస్తుత ఆర్ఎస్ఎస్ నేత మోహన్ భగవత్ కూడా హాజరయ్యారని గుర్తుంచుకోవాలి. 2024 ఎన్నికలకు ముందు దేశానికి హిందూత్వ సంకేతం ఇవ్వడం కోసమే వారి వారి కాంబినేషన్ అక్కడ అవసరమైంది. అయితే ఎన్నికలకు ముందు ఒక ఇంటర్వ్యూలో బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా మాట్లాడుతూ గతంలో బిజెపికి తగినంత బలం లేదు కనుక ఆర్ఎస్ఎస్ సహకారం తీసుకునేవారమనీ, ఇప్పుడు సొంత శక్తితో ఎదిగాం కనుక ఆ అవసరం లేదని వ్యాఖ్యానించారు.

# సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

### ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు

### సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ–, హాస్పిటాలిటీ–, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.

# వంటామనిషికిపూర్వవిద్యార్థు ల ఆత్మీయసన్మానం

**అక్షిత న్యూస్ మాద్గులపల్లి:**

మాద్గులపల్లి కుక్కడం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 నుండి 2025 వరకు వంటవృత్తిలో కొనసాగిస్తూ మధ్యాహ్న భోజనం పెడుతున్న ఎలుగూరి బిక్షం–సైదమ్మ దంపతులకు సోమవారంపాఠశాపాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి సమక్షంలోఆత్మీయ సన్మానంచేశారు. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులువెంకట్ రెడ్డి ,పూర్వ విద్యార్థులు చక్రపాణి లు మాట్లాడుతూ. నాటి నుండి నేటి వరకు పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డీస్తూ భిన్నత్వంలో ఏకత్వంల అందరినిసమానంగా చూసుకోవడంగొప్ప విషయమన్నారు. గత 25 ఏళ్ళుగా ఎంతోమంది ప్రధాన ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వచ్చి పోతుండగా వంట చేసే వ్యక్తులు మాత్రం మారలేదన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థులకు సుచిశు భ్రతతోకూడినవంటలు చేసి పెట్టిన బిక్షం–సైదమ్మ ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవీన్, శ్రవణ్, విజయ్,సతీష్,శేఖర్ ,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పురపాలకలో అక్రమ నిర్మాణాలపై కొరడా..





### నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు..

### అనుమతిలేని నిర్మాణాలు కూల్చివేసినట్లు కమీషనర్ వెల్లడి..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది లోని మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమనిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని దుండిగల్ మున్సిపల్ కమీషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ అన్నారు, 10వ వార్డు బీఆర్ఆర్ బావార్చి వెనక వెలసిన. అక్రమనిర్మాణాన్ని,దొమ్మరపోచంపల్లి లో రెండు అక్రమ నిర్మాణాలను జెసిబి,గ్యాస్ కట్టర్ సహాయంతో కూల్చివే శారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతిలేని నిర్మాణాలు చేపడితే ఎంతటివారినైనా ఉపేక్షఉంచేది లేద న్నారు, ఆయా గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు గుర్తించామని త్వరలో కూల్చివేస్తున్నట్లు తెలిపాడు,టిపిఓ సంజున,టౌన్ ప్లానింగ్ సిబ్బంది తిరుపతి,సతీష్,వేణు,రాము పాల్గొన్నారు...

# అమనగల్లుశ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయానికిస్లాబ్

### మాజీ దేవాలయ చైర్మన్ ఎల్లపల్లి వెంకటేష్–లక్ష్మి

**అక్షిత న్యూస్ వేములపల్లి:**

మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీలక్ష్మితిరుపతమ్మ గోపయ్యస్వామిఆ లయనిర్మాణంలో భాగంగా సోమవారం వేదపండితులుఎ ˘ార్యనారాయణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ స్లాబ్ నిర్మాణ పనులనుఆలయ నిర్మాణదాత,శ్రీపార్వతిరామలింగేశ్వరస్వామి దేవాలయ మాజీ చైర్మన్ ఎల్లపల్లి వెంకటేష్–లక్ష్మి దంపతులు ప్రారంభించారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆశీస్సులతో దేవాలయ నిర్మాణం సకాలంలో పూర్తి కావాలని, గ్రామ ప్రజలందరూ సుభిక్షంగాఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సామాజికవేత్త వల్లంపట్ల పోషయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పిల్లల సందీప్ నాయుడు, మాజీ మండల యూత్ అధ్యక్షులుపెరుమాళ్ళ నగేష్, మాజీ ఎంపీటీసీ మేక లలిత, మాజీ దేవాలయ చైర్మన్ బచ్చు వెంకన్న, పత్తిపాటి వినయ్, బిక్షం, పిట్టలసైదులు,వీరస్వామి,రామకోటి, బంటు ఎల్లయ్య, నరేష్,పేర్ల శంకర్, తో పాటు గ్రామ ప్రజలు తిరుపతమ్మతల్లి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# సన్‌రైజర్స్ ఐపీఎల్ 2025 ట్రోఫీ చేజారినట్టే!

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ పాత్ర దయనీయంగా మారింది. ఏ చిన్న జట్టు అయినా కూడా సన్‌రైజర్స్‌పై సులువుగా గెలిచేయొచ్చు అనేలా రీతిలో ఆరెంజ్ ఆర్మీ చెడ్డ పేరు తెచ్చుకుంటోంది. ఐదో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి నాలుగో ఓటమిని ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో తన చివరి స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన అతి తక్కువ సాధారణ స్కోర్‌ను కాపాడుకోలేక గుజరాత్‌కు మ్యాచ్‌ను అప్పగించింది. 7 వికెట్ల తేడాతో అత్యంత సులువుగా గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ను వశం చేసుకుంది. 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేయగా.. గుజరాత్ టైటాన్స్ 3 వికెట్ల నష్టానికి 16.4 ఓవర్లలో లక్ష్యం చేధించింది.టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ తన సొంతగడ్డపై భారీ స్కోర్ చేయలేకపోవడం గమనార్హం. గతంలో అత్యంత భారీ స్కోర్లు నమోదు చేసిన స్టేడియంలోనే 152 పరుగులు నమోదు చేసింది. అది 8 వికెట్లు కోల్పోయి చేయడం ఇదే తొలిసారి కావొచ్చు. ఈసారి టాపార్డర్లు చేతులెత్తేయకుండా అతి తక్కువ పరుగులు సాధించారు. నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులు అత్యధిక స్కోర్ కావడం విశేషం. అభిషేక్ శర్మ (18), ట్రావిస్ హెడ్ (8), ఇషాన్ కిషన్ (17), హెన్రిచ్ క్లాసెన్ (27), అనికేత్ వర్మ (18), పాట్ కమిన్స్ (22లి), షమీ (6) ఇలా పరుగులు చేశారు. గుజరాత్ బౌలింగ్ అద్భుతంగా వేసింది. మరోసారి మహ్మద్ సిరాజ్ బంతితో దుమ్మురేపాడు. నాలుగు వికెట్లు తీసి సన్‌రైజర్స్ బ్యాటర్లను వెంటవెంటనే మైదానం నుంచి సిరాజ్ మియా పంపించి వేశాడు. ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ తలా రెండు వికెట్లు తీశారు.సన్‌రైజర్స్ విధించిన తక్కువ లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సునాయాసంగా చేధించారు. 16.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. జోస్ బట్లర్ డకౌట్ కాగా.. సాయి సుదర్శన్ ఐదు పరుగులకే పరిమితమైన వేళ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెచ్చిపోయి ఆడాడు. 43 బంతుల్లో 61 పరుగులు చేసి మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మొత్తం 9 ఫోర్లు బాదాడు. గిల్‌కు జత కట్టిన వాషింగ్టన్ సుందర్ అద్భుత ప్రదర్శన చేసి అర్ధ శతకానికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. రూథర్ ఫోర్డ్ (35) పరుగులతో రాణించడంతో టైటాన్స్ విజయం సాధించింది. బ్యాటర్లు చేసిన తక్కువ స్కోర్‌ను సన్‌రైజర్స్ బౌలర్లు కాపాడలేకపోగా.. మ్యాచ్‌ను ముందే అప్పగించేశారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ 2 వికెట్లతో పర్వాలేదనిపించగా.. పాట్ కమిన్స్ ఒక వికెట్ తీశారు. మిగతా బౌలర్లు వేశామంటే వేశామన్నట్టు వారి ప్రదర్శన ఉంది. బ్యాటర్లు.. బౌలర్లు విఫలమవడంతో నాలుగో మ్యాచ్‌ను కూడా ఇచ్చేసుకుని పాయింట్ల పట్టికలో చివరి స్థానాన్ని సన్‌రైజర్స్ సభ్యులు పదిలం చేసుకున్నారు.తొలి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినా జట్టు ఇది అని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సందేహాలు వస్తున్నాయి. తొలి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేయడమే కాకుండా ఆ మ్యాచ్‌ను గెలవడంతో ఈసారి కూడా మళ్లీ ఆరెంజ్ ఆర్మీ ఫైనల్ దాకా వెళ్తుందని అందరూ ఊహించారు. ప్రత్యర్థి జట్లు కూడా బెంబేలెత్తిపోయాయి. అనంతరం ఏం జరిగిందో ఏమిటో తెలియదు కానీ అనంతరం జరిగిన ప్రతి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోతుంది. జట్టుతో సంబంధం లేకుండా ఆడిన ప్రతి మ్యాచ్ ఓడిపోవడం సన్‌రైజర్స్ అభిమానులకే కాదు ప్రతి క్రికెట్ అభిమానికి విస్తుగొలుపుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు అన్నింట్లో సమష్టి వైఫల్యంతో వరుస మ్యాచ్‌లు కోల్పోతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ సెమీస్‌కు వెళ్లే అవకాశాలు దాదాపుగా కష్టంగా కనిపిస్తోంది. రానున్న మ్యాచ్‌ల్లో దాదాపుగా అన్ని గెలిస్తే తప్ప అవకాశం లేదు. మరి తదుపరి మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందో వేచి చూడాలి.



## థర్డ్ అంపైర్ పై నెటిజన్ల ఫైర్..

**అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఒక క్యాచ్ పై కాంట్రోవర్సీ నెలకొంది. గుజరాత్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్ ఇచ్చిన క్యాచ్ ను అనికేత్ వర్మ అందుకోవడంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. వాషింగ్టన్ ఔట్ కాదని, బంతి నేలను తాకిందని నెటిజన్లు ఆక్షేపిస్తున్నారు. థర్డ్ అంపైర్ ఓవర్ స్మార్ట్ కారణంగా వాషీ.. మెయిడిన్ ఐపీఎల్ ఫిఫ్టీ చేసే అవకాశం కోల్పోయాడని సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ పై 7 వికెట్లతో గుజరాత్ ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (34 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (4/17) ఐపీఎల్ కెరీర్ బెస్ట్ ఫిగర్స్ తో సత్తా చాటాడు. అనంతరం ఛేదనలో గుజరాత్ 16.4 ఓవర్లలో 3 వికెట్లకు 153 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (43 బంతుల్లో 61 నాటౌట్, 9 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. కీలకదశలో ఆకట్టుకునే ఇన్నింగ్స్ ను ఆడాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (2/28)తో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో 14వ ఓవర్లో కాంట్రవర్సీ క్యాచ్ ను అనికతే అందుకున్నాడు. ఈ మ్యాచ్ లో నాలుగో నెంబర్లో బ్యాటింగ్ కు దిగిన వాషింగ్టన్ అద్భుతంగా ఆడాడు. పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన ఈ పిచ్ పై ధనాధన్ ఆటతీరుతో వాషి రెచ్చిపోయాడు. తను ఆడిన ఇన్నింగ్స్ తోనే టైటాన్స్ విజయం సాధించించి అనడంలో ఎలాంటి సందేహం లేదు. గిల్ హాఫ్ సెంచరీ బాదినా, గెలుపుకు బాట వేసిన క్రెడిట్ మాత్రం వాషికే దక్కుతుంది. ఇక మ్యాచ్ 14వ ఓవర్ వేసిన షమీ.. బ్యాక్ ఆఫ్ లెంగ్త్ బంతిన వేయగా, వాషి దాన్ని స్వీపర్ కవర్ వైపు ఆడాడు. అక్కడే పొంచి ఉన్న అనికేత్ ముందుకు అద్భుతంగా డైవ్ చేస్తూ క్యాచ్ అందుకున్నాడు. అయితే దీనిపై అనుమానంతో అంపైర్లు థర్డ్ అంపైర్ ను సంప్రదించారు. పలుమార్లు రీప్లేలు చూసిన అంపైర్.. బంతి నేలను తాకలేదని, క్యాచ్ అందుకునేటప్పుడు బంతి కింద చేతివేళ్లు ఉన్నాయని తీర్మాణించి క్యాచౌట్ గా ప్రకటించాడు. సరైన ఎవిడెన్స్ లేకుండానే వాషిని థర్డ్ అంపైర్ నితీన్ మీనన్ ఔట్ గా ప్రకటించాడని నెటిజన్లు ఫైరవుతున్నారు. టీవీల్లో రీప్లేలో బంతి నేలకు తాకినట్లు కొన్నియాంగిళ్లలో కనిపించిందని, బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్ ను నాటౌట్ గా ప్రకటిస్తే బాగుండేదని చురకలు అంటించారు. థర్డ్ అంపైర్ అసమర్థత కారణంగా వాషి. ఐపీఎల్లో తన తొలి ఫిఫ్టీని చేసుకునే అవకాశాన్ని కోల్పోయాడని దుయ్యబట్టారు.

# రిడెంప్షన్‌కు వేళాయె..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## ఎస్‌జీబీ ముందస్తు ఉపసంహరణల తేదీలివే..

ఎస్‌జీబీ ముందస్తు ఉపసంహరణల తేదీలివే..

## 2017-18 సిరీస్ 3-6కు ఈ నెలలోనే దరఖాస్తులు

**అక్షిత ప్రతినిధి :**

సావరిన్ గోల్డ్ బాండ్లు (ఎస్‌జీబీ) 5 ఏండ్ల లాకిన్ పీరియడ్‌తో 8 ఏండ్ల కాలపరిమితిని కలిగి ఉంటాయి. ఈ బాండ్లు కొన్న 5 ఏండ్ల తర్వాతే ముందస్తు ఉపసంహరణలకు వీలుంటుంది. అంటే 6, 7, 8 సంవత్సరాల్లో మదుపరులు ఎప్పుడైనా తమ పెట్టుబడులను వెనుకకు తీసుకోవచ్చన్నమాట. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తేదీలను ప్రకటిస్తుంది. ఈ క్రమంలోనే 2017-18 సిరీస్‌లో ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ విజ్ఞప్తులకు అర్హత ఉన్న 4 విడుతలకుగాను చివరి తేదీలు విడుదలయ్యాయి. అయితే వీటి దరఖాస్తులకున్న గడువులు ఈ నెలలోనే ముగుస్తుండటం గమనార్హం. ఎస్‌జీబీల్లో మదుపు చేసినవారు ఈ అవకాశాన్ని వదులుకుంటే తదుపరి ప్రకటనదాకా ఆగాల్సిందే. ఇక ఆర్బీఐ ప్రకటించిన ఆ వివరాల్లోకి వెళ్తే..




### మదుపరులు ఏం చేయాలి

ఎస్‌జీబీల్లో పెట్టుబడులు పెట్టిన మదుపరులు రిడెంప్షన్ షెడ్యూల్‌ను జాగ్రత్తగా గమనించాలి. మనం కొన్న బాండ్లు ఏ ఆర్థిక సంవత్సరం, అందులో ఏ సిరీస్‌కు చెందినవో తప్పక తెలిసి ఉండాలి. అవి జారీ అయిన తేదీలనూ గుర్తుపెట్టుకోవాలి. అప్పుడే మనకు అవసరమైతే మెచ్యూరిటీకి ముందే రిడెంప్షన్ (బాండ్ల నగదీకరణ)కు వీలుపడుతుంది. ఇక ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఎన్ఎస్‌డీఎల్/సీడీఎస్ఎల్/ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్/రిసీవింగ్ ఆఫీసులకు పంపాలి. ఆర్బీఐ ఇచ్చిన గడువులోగా దరఖాస్తుల్ని అందజేస్తేనే రిడెంప్షన్‌కు వీలుంటుంది.

### ఏమిటీ ఎస్‌జీబీలు?

సావరిన్ గోల్డ్ బాండ్లు అంటే ప్రభుత్వ సెక్యూరిటీలు. కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ జారీ చేస్తుంది. ఈ బాండ్లు గ్రాముల లెక్కన ఉంటాయి. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలైతే గరిష్ఠంగా 4 కిలోలు.. ట్రస్టులు, నిర్దేశిత సంస్థలు 20 కిలోల బంగారానికి సమానంగా పెట్టుబడులు పెట్టవచ్చు. భౌతిక బంగారానికి ప్రత్యామ్నాయంగా ఈ ఎస్‌జీబీలను కేంద్రం 2015 నవంబర్‌లో పరిచయం చేసింది. దేశంలో నగలు, ఇతరత్రా రూపాల్లో నిరుపయోగంగా ఉండే బంగారం పరిమాణాన్ని తగ్గించాలన్నదే ఈ బాండ్ల లక్ష్యం. ఇక మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధరల ఆధారంగా ఈ బాండ్ల రేట్లు, రాబడులుంటాయి. ఇన్వెస్టర్లకు పెట్టుబడులపై ఏటా 2.5 శాతం వడ్డీరేటు కూడా లభిస్తుంది. 6 నెలలకోసారి మదుపరి బ్యాంక్ ఖాతాలో జమవుతుంది. రిడెంప్షన్ తర్వాత కూడా ఖాతాలోనే తుది మొత్తాలు జమవుతాయి.



## టారిఫ్‌లు, ఆర్బీఐ సమీక్షపైనే దృష్టి

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలతో ఉలిక్కిపడ్డాయి. వరుస నష్టాల నుంచి సూచీలు కోలుకుంటున్న తరుణంలో టారిఫ్‌ల పిడుగు వచ్చిపడింది. ప్రపంచవ్యాప్తంగా ఇది వాణిజ్య యుద్ధానికి దారితీయగా.. మదుపరుల భయాల నడుమ ఈక్విటీ మార్కెట్లు అంతటా కుప్పకూలిపోయాయి. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 2,050.23 పాయింట్లు లేదా 2.64 శాతం పతనమై 75,364.69 వద్ద నిలిచింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 614.80 పాయింట్లు లేదా 2.61 శాతం క్షీణించి 22,904.45 దగ్గర స్థిరపడింది.ఈ నేపథ్యంలో ఈ వారం కూడా ట్రేడ్ వార్ భయాలు మార్కెట్లను వెంటాడుతాయని, ఆయా దేశాలు అమెరికా టారిఫ్‌లపై స్పందించే తీరే కీలకమని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే చైనా దీటుగా స్పందించింది. తమ దేశంలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై 34 శాతం అదనపు సుంకాలుంటాయని ప్రకటించింది. ఈ క్రమంలో మరికొన్ని దేశాలూ ఇదే దిశగా వెళ్తుండగా, ఇంకొన్ని దేశాలు అమెరికాతో చర్చలకు ప్రయత్నిస్తున్నాయి. ఇక ఈ విషయంలో భారత్ ప్రతిస్పందన కూడా స్టాక్ మార్కెట్లకు దిశా-నిర్దేశం చేయగలదు. ఇదిలావుంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష కూడా కీలకమే.ఈ నెల 9న ఆర్బీఐ ద్రవ్యసమీక్ష నిర్ణయాలుంటాయి. గత సమీక్షలో చాలాకాలం తర్వాత రెపోరేటును పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. దీంతో ఈసారి కూడా వడ్డీరేట్ల కోత ఉంటుందన్న అంచనాలే నెలకొన్నాయి. ఇదే జరిగితే ఇప్పుడున్న పరిస్థితుల్లో మార్కెట్లకు కొత్త ఉత్సాహం లభించినట్టే అనుకోవచ్చు. అలాకాకపోతే మాత్రం సూచీలు మరింత దిగజారే అవకాశాలే ఎక్కువ. మదుపరులపై అమ్మకాల ఒత్తిడి కొనసాగవచ్చు మరి.ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ దేశీయ మార్కెట్లను ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చు. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,600 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు.

# ఆరోగ్య అవగాహన కార్యక్రమం

## మండలవైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్




**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగగిరి లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2025 సంవత్సరానికి తల్లి బిడ్డల ఆరోగ్యం తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి వివరించారు, సంవత్సరం అంతా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలు తమ జీవన శైలిలో మార్పులను చేసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సంపాదించుకొని సంతోషంగా జీవించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ . నూర్జహాన్ బేగం,సూపర్వైజర్ చల్ల పద్మ,ఇందిరాల రామకృష్ణ, అలివేలు స్వరూప,లక్ష్మి నర్సింగ్ ఆఫీసర్ మరియమ్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## మాజీ ఉపసర్పంచ్ యరకలపూడి గిరి



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి:**

కలియుగ దైవం శ్రీ రాములు ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రేవూరు గ్రామ ఉపసర్పంచ్ యరకలపూడి గిరి అన్నారు రేవూరు గ్రామం బీసీ కాలనీ లో మాజీ ఉపసర్పంచ్ యరకలపూడి చిన్నగిరి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం తన సొంత ఖర్చులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీరాముని కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆరోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని ఆ శ్రీరాముని వేడుకుంటూనట్లు ఆయన తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి గ్రామ పెద్దలు అరమాస శ్రీనివాసరావు,ముత్తినేని రమేష్,ముత్తినేని సతీష్,అల్లూరి భార్గవ్ కాలనీ వాస్తవాలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

## నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు నాంపల్లి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో కి వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతు ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు చాకిరిలోని బ్రతుకుతూ చాలీచాలని వేతనాలతో అర్ధ అకలితో కార్మికులు పనిచేస్తున్నారని నెల నెలకు వేతనాలు రాకుండా పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల ఇల్లు గడవని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వ్యాఖరిని వీడాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం కై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికుల కి ప్రమాద బీమా ఈ.ఎస్.ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని ఇందిరమ్మ ఇండ్లు జిపి కార్మికులకు వర్తింపచేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు పల్లెటి హరికృష్ణ,నాగిళ్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య, సహాయ కార్యదర్శి గణేష్,మరియమ్మ, అరుణ, ఉషయ్య, లక్ష్మయ్య, సభ్యులు అబ్బరలీ జువికిలాల్, బాల్కోటి అంజయ్య, సాయిలు, సైదమ్మ సులోచన ఈరమ్మ చంద్రయ్య సాయమ్మ,రాములు రవి తేజ తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి కొనుగోలు కేంద్రాల ప్రారంభం...!

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర...!!

## మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న...!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

రైతులు ధాన్యం (ఐకెపి సెంటర్) ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని... దళారులను నమ్మి మోసపోవద్దని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని పోచన్నపేట. నాగిరెడ్డిపల్లె గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చేందుకు మేమున్నామన్నారు. ఐకెపి సెంటర్లో ధాన్యం విక్రయిస్తే 48





గంటల్లో మీ ఖాతాల్లో డబ్బులు జమ అయితాయి అన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2320/- రూపాయలు... సాధారణ ధాన్యానికి 2300/- మద్దతు ధర లభిస్తుందన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ... ప్రజలకు ఉచిత బస్సు ప్రయాణం... 200 యూనిట్ల లోపు ప్రతి ఇంటికి ఉచిత కరెంటు అందిస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, సిద్దులగుట్ట దేవస్థాన చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, దేవస్థాన డైరెక్టర్లు ఈర్ల శివరాములు, సూత్రమైన రామకృష్ణ, నేరెళ్ల రాజయ్య గౌడ్, కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఐకెపి సీసీలు నర్సింహులు, వంగపల్లి తిరుమల, అగ్రికల్చర్ ఆఫీసర్ రత్నాకర్ రెడ్డి, ఏ ఈ ఓ విగ్నేశ్వరి. వి.ఓ.ఎ లు సులోచన. హేమలత, వి.ఓ అధ్యక్షురాలు శోభ, దంతూరి బాలమణి, స్వప్న, కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, మల్లమ్మ, మమత, ఎల్లమ్మ, గంధాల స్వరూప, మానేపల్లి బాలమణి, శ్రీలత, ప్రేమలత, సరిత, హమ్మలి అధ్యక్షుడు కర్రె నర్సింహులు, అశోక్, గిరి, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఎద్దు హరీష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, జి మాల తదితరులు పాల్గొన్నారు.

# జనగామ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం...!

## ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నాను...!!

## వరంగల్ సభను విజయవంతం చేయాలి...!!!

## జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గంలో చెక్కు చెదారకుండా కార్యకర్తలుగా మనం ఉన్నాం... ప్రజలకు రావాల్సిన నిధులు ప్రభుత్వంలో మన వంతుగా తప్పకుండా తెచ్చుకుంటామని... ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అవసరమైతే మంత్రుల దగ్గరకు వెళ్లి నిధులు తీసుకురావడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు... సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ పట్టణ, జనగామ మండల, బచ్చన్నపేట మండల... ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పట్టణాభివృద్ధిలో రోడ్లు, డ్రైనేజీ వంటి పనుల్లో ఎంతో పురోగతి సాధించినట్లు చెప్పారు. విద్య, వైద్య రంగాల్లో కూడా తాను సహకారం అందించినట్లు తెలిపారు. నా విద్యాసంస్థ ద్వారా విద్యార్థులకు సహాయం చేశాను. ప్రభుత్వ హాస్పిటల్కు సిటీ స్కాన్ వంటి సదుపాయాల కోసం మూడు




సార్లు అసెంబ్లీలో మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఆమోదింపజేశాను...ప్రజల అవసరాలకు సకాలంలో స్పందించే నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంలో మన వంతు రావాలంటే పోరాడాలి... ప్రజల కోసం తల వంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.సీఎంఆర్ ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల్లో 100 శాతం ప్రయోజనాలు అందజేసినట్లు చెప్పారు. 16 నెలలుగా ప్రజల మధ్యలోనే ఉన్నాను. మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికై ఎక్కువ సమయం నేను ప్రజల్లో గడిపాను అని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై తీవ్ర విమర్శలు చేశారు. "రుణమాఫీ, ఉద్యోగాలు, కౌలు రైతులకు సాయం ఇవన్నీ మాటలకే పరిమితం అయ్యాయని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన




హామీలు అమలు కాలేదని విమర్శించారు.కడియంపై తీవ్ర విమర్శలు చేస్తూ, బీఆర్ఎస్ ఆశీర్వాదంతో గెలిచిన వ్యక్తి అతడు. సిగ్గు శరం లేకుండా ఊసరవెల్లిలా పార్టీ మారిండు. కానీ నువ్వు భూములు కబ్జా చేస్తే రేస్ కుక్కలా కాపాడు కుంటా... నీలా గుంట నక్క కాదు అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ కి, బీఆర్ఎస్ పార్టీకి విశ్వాసం ఉన్న కుక్కను. ప్రజలను కాపాడటంలో ఎప్పుడూ ముందుండే లక్షణాలు నాకు ఉన్నాయి.ఘన్పూర్లో నాలుగు సార్లు ఓడిపోతే గులాబీ జెండాతో గెలిపించాం. ప్రజలు ఆశీర్వాదం ఇస్తే వినేవాడిని. కానీ అహంకారాన్ని మేము సహించమని ఆయన స్పష్టం చేశారు..అనంతరం జనగామలో సీనియర్ నాయకత్వం ఉన్నది. మనం ముందుండాలని పిలుపునిచ్చారు. వరంగల్ సభను విజయవంతం చేయాలని, ఐక్యంగా వెళ్లాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం వివిధ గ్రామాలలో ' జై బాపు జై భీమ్ జై సంవిధాన్ 'కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,బడుగు బలహీన వర్గాల అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తోడు ఉంటుందని జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు చింతలపాలెం మండలంలో పీక్లా నాయక్ తండా,ఎర్రకుంట తండా గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పీక్లా నాయక్ తండ మాజీ ఉపసర్పంచ్ లకావత్ సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు లావుడియా లాకు,లకావత్ విజయ్ ,ఎర్రగుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి హుస్సేన్,వాంకుడోత్ నందా,గుగులోతు నాగరాజు,చింతలపాలెం శివాలయం చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి,శాగంరెడ్డి గోపాల్ రెడ్డి, కన్నా హనుమంతరావు,దొండపాడు సొసైటీ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్ యాదవ్,దొండపాడు గ్రామ శాఖ అధ్యక్షులు వెంకయ్య, రామారావు,బొబ్బా నాగిరెడ్డి,సాయి, వెంకటరెడ్డిబీ లావుడియా కోటేష్,నాగులు, బానోతు నాగు,రూపావత్ వెంకటేశ్వర్లు, భూక్య నాగులు, బాబు, హనుమ, రాజేందర్,జగన్,సైదులు,ప్రసాద్ దితరులు పాల్గొన్నారు.


# గ్రాడ్యుయేషన్‌డే వేడుకలతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి...

**- డిబిహెచ్ఎస్ ప్రిన్సిపాల్ రూఫస్..**

**- జోగిపేట డిబిహెచ్ఎస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు..**

అందోలు, అక్షిత ప్రతినిధి : గ్రాడ్యుయేషన్ దినోత్సవం వేడుకలతో విద్యార్థులలో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని సెంట్ డాన్ బాస్కో హై స్కూల్ ప్రిన్సిపాల్ రూపస్ అన్నారు. సోమవారం జోగిపేటలోని సెయింట్ డాన్‌బాస్కో హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డిబిహెచ్ఎస్ పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాదర్ ఫోర్లన్స్, ప్రిన్సిపాల్ పాదర్ రూఫస్ హజరై విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి అందించి పై తరగతిలో ప్రవేశం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు , క్రమ శిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. విద్యార్థులలో రాబోయే డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, దేశానికి అవసరమైన నాయకులు వున్నారని వారిని వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులదే అని వారి బాధ్యతను గుర్తుచేసారు. భవిష్యత్తులో పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నస్థాయికి ఎదగాలని వారిని ఆశీర్వదించారు. పిల్లలందరూ జంక్ ఫుడ్ వైపు ఎక్కువగా మక్కువ చూపుతూ వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు అని అన్నారు. చిన్నప్పటి నుండే గ్యాస్ట్రిక్ సమస్యలు వంటి వాటితో ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజుల్లో పిల్లలకు పెద్దల పట్ల గౌరవం లేదని అన్నారు. ఇందుకు కారణం పిల్లలు ఎడతెరప లేకుండా ఫోన్లు చూడడం వలన అని హెచ్చరించారు.తల్లిదండ్రులు పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచాలని అన్నారు.కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఫాదర్ నరేష్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమల, బీనా, ప్రభిత, హారికతో పాటు తదితరులు పాల్గొన్నారు.






# శివాజీ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాల ఆవిష్కరణ

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూర్ :-మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో 13-04-2025 ఆదివారం రోజున శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ మాట్లాడుతూ... పౌరుషం, ఆత్మాభిమానం, భారతమాత ముద్దుబిడ్డ శివాజీ మహారాజ్ యొక్క విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరించుకోవడం చాలా గౌరవంగా మరియు సంతోషంగా ఉంది అని తెలిపారు...ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున శివాజీ అభిమానులు,ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు,అధికారులు పత్రికా విలేకరులు మండలప్రజలు యువజన సంఘాల సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్,గ్రామ పెద్దలు,యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



# హిందీ సినిమాలో మెయిన్ లీడ్..



ఇంట గెలిచి రచ్చ గెలవమనేది ఆర్యోక్తి. మన తెలుగమ్మాయి అనన్య నాగళ్ల ఆ మాటను నిజం చేస్తూ.. ముందు ఇంటను గెలిచి.. ఇప్పుడు రచ్చను గెలిచేందుకు సమాయత్తమవుతున్నది. మల్లేశం, వకీల్‌సాబ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న అనన్య.. ఆ తర్వాత ప్లేబ్యాక్, తంత్ర, పొట్టేల్, బహిష్కరణ(వెబ్ సిరీస్) వంటి ప్రాజెక్టులతో మంచి నటిగా కూడా కితాబులందుకున్నది.త్వరలో ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ డెబ్యూ ఇవ్వడానికి కూడా రంగం సిద్ధం చేసుకుంది. ఏక్తా ఫిల్మ్ ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై హిమ్మత్ లడుమోర్ నిర్మాణంలో ఓ విమన్ సెంట్రిక్ మూవీ చేస్తున్నది అనన్య నాగళ్ల. ఈ చిత్రానికి రాకేష్ జగ్గి దర్శకుడు. ఇందులో అనన్య ట్రైబల్ లేడీగా కనిపిస్తుందని సమాచారం. 'కాంత' అనే టైటిల్‌ను ఈ సినిమాకు పరిశీలిస్తున్నారు. ముంబయ్ హీరోయిన్లు టాలీవుడ్‌లో పాగా వేస్తున్న నేటి తరుణంలో ఓ తెలుగమ్మాయి బాలీవుడ్ సినిమాలో లీడ్ రోల్ చేయడం నిజంగా తెలుగువారందరికీ గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# అఖిల్‌కి పెళ్లి కళ వచ్చేసినట్టేనా.

అక్కినేని మూడో తరం వారసుడు అఖిల్ సినిమాల సంగతేమో కాని పెళ్లి వార్తలతో వార్తలలో వస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం జైనబ్ రవ్జీతో నిశ్చితార్థం జరుపుకున్నారు. అయితే పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండగా, దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదు. వీలైనంత తొందరలనే ఈ జంట పెళ్లి పీటలు ఎక్కనున్నట్టు తెలుస్తుంది. అయితే రీసెంట్‌గా అఖిల్, జైనాబ్ ఇద్దరూ జంటగా హైదరాబాద్ విమానాశ్రయంలో కనిపించారు. ఎయిర్ పోర్టులో ఒకరి చేయి ఒకరు పట్టుకుని నడుచుకుంటూ వెళుతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది.వీరిని ఇలా చూసిన నెటిజన్స్ పెళ్లి కళ వచ్చేసింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ జంట చాలా చూడముచ్చటగా ఉందని, పెళ్లి పనులలో వారు బిజీగా ఉన్నారేమో అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు కాబోయే భార్యతో కలిసి బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం టూర్ వేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో స్పెషల్‌గా పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేందుకే ఇద్దరు మంచి ప్లేస్‌కి వెళుతున్నారేమో అని, ఇదే అఖిల్ లాస్ట్ బ్యాచిలర్ బర్త్ డే పార్టీ అవుతుందేమో అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# సీతా పయనం.. పవనుడి సాయం..



యాక్షన్‌కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'సీతా పయనం'. ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్‌రాజ్, కోవై సరళ కీలక పాత్రధారులు. అర్జున్ ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. వీరితోపాటు కన్నడ స్టార్‌హీరో ధ్రువ సర్జా కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం అయ్యారు. ఆయన ఇందులో 'పవన్' అనే ఓ పవర్‌ఫుల్ పాత్ర పోషిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఈ సినిమాలో ధ్రువ సర్జా పోషిస్తున్న 'పవన్' పాత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో మాస్ మెచ్చేలా ఈ పోస్టర్‌లో ధ్రువ కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నది. ధ్రువ సర్జా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: జి.బాలమురుగన్, సంగీతం: అనుప్ రూబెన్స్, నిర్మాణం: శ్రీరామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్.



# మనసుల్ని హత్తుకునే ప్రేమకథ

తెలుగమ్మాయి సుమయరెడ్డి కథానాయికగా నటిస్తూ నిర్మించిన ఫీల్‌గుడ్ ఎమోషనల్ లవ్‌స్టోరీ 'డియర్ ఉమ'. ఈ సినిమాకు రచయిత కూడా ఆమే కావడం విశేషం. సాయిరాజేష్ మహాదేవ్ దర్శకుడు. ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ విషయాన్ని ఆదివారం మేకర్స్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇప్పటివరకూ విడుదల చేసిన ప్రచార చిత్రాల వల్ల సినిమాపై అంచనాలు పెరిగాయని, ఇందులో అద్భుతమైన ప్రేమకథతోపాటు చక్కని సందేశం కూడా ఉంటుందని, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కిన ఈ చిత్రంలో సగటు ప్రేక్షకుడికి కావాల్సిన అంశాలన్నీ ఉంటాయని మేకర్స్ తెలిపారు. పృథ్వీ అంబర్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, సప్తగిరి, అజయ్‌ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, రూపలక్ష్మి, తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రాజ్ తోట, సంగీతం: రధన్, నిర్మాణం: సుమ చిత్ర ఆర్ట్స్.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిన "విపంచి"





## జీవన సాఫల్య, ఉగాది పురస్కారాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వాసు నామ ఉగాది పురస్కారాలు - 2025, 2022, 23, 24, జీవన సాఫల్య పురస్కారాలను రవీంద్ర భారతి లోని ఆడిటోరియంలో నిర్వహించారు. విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథిగా డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి స్పెషల్ గ్రేడ్ కలెక్టర్, ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డు లను ప్రధానం చేశారు. వివిధ రంగాలలో పని చేసి గుర్తింపు లేకుండా గ్రామీణ ప్రాంతాలలో సేవలను అందిస్తున్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారికి అవార్డు లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆరోగ్యం, విద్య, సాహిత్యం, కళలు వివిధ రంగాలలో బయటి ప్రపంచానికి తెలియని ఎందరినో "విపంచి ఫౌండేషన్" గుర్తించి అవార్డులు ఇవ్వటం ఎంతో గర్వకారణం అని అన్నారు. నేటి సమాజంలో డబ్బులు ఇచ్చి అవార్డులు కొనుక్కునే వారు ఉన్నారని, ఈ అవార్డుల ఎంపికలో వీరి నైపుణ్యాన్ని చూస్తేనే తెలిసిపోతుందని గుర్తు చేశారు. అవార్డు గ్రహీతలు వారి మనోగతలను తెలియజేశారు. ఎక్కడో మారుమూల పల్లెల్లో ఉన్న మా సేవలను గుర్తించి ఈ అవార్డులు అందజేసిన విపంచి ఫౌండేషన్ నిర్వాహకులు అడుగుల శ్రీనివాస్, వారి మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జీవన సాఫల్య పురస్కార గ్రహీతలు : ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణరావు, హైదరాబాద్ (2022), కూర రఘువీర్, హైదరాబాద్ (2023), గాదె వినోద్ రెడ్డి, నల్గొండ జిల్లా (2024)ఉగాది పురస్కార గ్రహీతలు (2022): పోలోజు రాజు గాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా, సామల పణికుమార్, సాహిత్యం నల్లగొండ జిల్లా, ఎండి ఫర్హాత్ సామాజికం (ప్రజారోగ్య కోవిడ్ 19 వారియర్) యాదాద్రి భువనగిరి జిల్లా, గడ్డం సత్యనారాయణ సామాజికం (గ్రామీణ గ్రంథాలయ సేవ) సూర్యాపేట జిల్లా, శ్రీపాద శ్రీనివాస్ సాహిత్యం రంగారెడ్డి జిల్లా (2023): రామోజీ పాండు రంగా చారి జానపద గాయకులు రంగారెడ్డి జిల్లా, డాక్టర్ నర్ర ప్రవీణ్ రెడ్డి సాహిత్యం నల్లగొండ జిల్లా, చిట్టిపోలు వెంకటేశం యక్షగానం, యాదాద్రి భువనగిరి జిల్లా, మంద అనిల్ సామాజికం, గ్రంథాలయ స్థాపన, పెద్దపల్లి జిల్లా, అంతటి సదానందం సాహిత్యం నల్లగొండ జిల్లా, (2024): డాక్టర్ కళ్యాణ చక్రవర్తి సామాజికం, (ప్రజా ఆరోగ్యం) నల్గొండ జిల్లా, సర్దార్ బహదూర్ సింగ్ సాహిత్యం నల్గొండ జిల్లా, కొండపి వెంకట గణేష్ బాబు సామాజికం, విశాఖపట్నం జిల్లా, గంట రామ్మోహన్ రెడ్డి సామాజికం ( గ్రామీణ గ్రంథాలయ స్థాపన) కడప జిల్లా, శ్రీయాన్ శ్రీరంగం బాలల కార్టూనిస్ట్ హైదరాబాద్ జిల్లాల వారిని ప్రశంసా పత్రం, మెమొంటో, శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాసు మాట్లాడుతూ అవార్డుల కార్యక్రమానికి మేము పిలువగానే విచ్చేసిన ముఖ్య అతిథులు, అవార్డు గ్రహీతలు, భాషా సంస్కృతిక సంస్థకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు దరువు అంజన్న, సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలా చారి, నక్కెర్తి శ్రీనివాస్, నాగభూషణం, ఆనందు, కనకాచారి, ప్రసాద్ శ్రీనివాసు, కూరెళ్ల నరసింహ చారి, అనుముల అక్షయ, అందోజ్ ఉమారాణి, మానస, నికిత, హర్షిత, మిధున వివిధ రంగాల అవార్డు గ్రహీతలు, నిర్వాహకులు విపంచి ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధపూర్ణిమకు మిస్ వరల్డ్ తాకిడి




## మే 12న సాగర్ కు రాక పక్కా ఏర్పాట్లు చేపట్టాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

బుద్ధపూర్ణిమ సందర్భంగా మే 12న నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుధవనాన్ని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిస్ వరల్డ్ పోటీ దారుల రాక ఏర్పాట్ల విషయమై సోమవారం సాయంత్రం ఆమె తన ఛాంబర్ లో పర్యాటక ,రెవెన్యూ, పోలీస్, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసియా దేశాలకు చెందిన 30 మంది ప్రపంచ సుందరి ఫోటిదారులు బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ద వనానికి రానున్నారని, ఇందులో భాగంగా ఆరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 వరకు విజయ విహార్, బుద్ధ వనంలలో వారు గడిపే అవకాశం ఉందని తెలిపారు . ముందుగా వీరు హైదరాబాద్ నుండి వచ్చే దారిలో చింతపల్లి వద్ద కాసేపు విశ్రాంతి తీసుకుని బుద్దవనానికి బయలుదేరుతారని, అనంతరం బుద్ధ వనంలో జాతక వనం పరిశీలిస్తారని, అనంతరం బుద్ధుని ధ్యాన మందిరంలో ధ్యానంలో పాల్గొంటారని, అందువల్ల వారికి ఎలాంటి లోటు పాట్లు కలగకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం తీసుకోవాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ అధికారులకు అలాగే బందోబస్తుపై పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని తప్ప ఇతరులు ఎవరిని బుద్ధ వనంలోకి అనుమతించకూడదని చెప్పారు. విజయ్ విహార్ లో వారు విశ్రాంతి తీసుకునేందుకు రూములు సిద్ధం చేయాలని, ఒకవేళ నాగార్జునసాగర్ డ్యామును చూసేందుకు వచ్చినట్లయితే అక్కడ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది తాగునీరు, దారి పొడవున పారిశుధ్యం నిర్వహించాలన్నారు. ప్రపంచ సుందరి పోటీలో పాల్గొనేవారు తిరిగే అన్ని ప్రదేశాలను ముందే తిరిగి పరిశీలించాలని, సిసిటీవీలు ఏర్పాటు చేయాలని, మెడికల్ టీం ,ఫైర్ టీములు ఏర్పాటు చేయాలని,ఆహారం ,తాగునీరుతో పాటు, అన్ని విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఒక్కో ప్రదేశం వద్ద ఒక సీఐ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించాలని పోలీసు అధికారులతో కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, బుద్ధవనం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ సూధన్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్, మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారుల తోపాటు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.



## అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు.



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి చర్చిగా గిల్లాపూర్ లో. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికుల సమాచారం మేరకు తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ కు సమాచారం అందడంతో ఆర్ ఐ రవి కుమార్ కు పరిశీలన చేసి చర్యలు చేపట్టాలని కోరడంతో గతంలో కూల్చిన చోటే మళ్లీ నిర్మాణం డోర్ కిటికీ పెట్టడంతో సోమవారం వెంటనే వెళ్లి వీఆర్ఏలతో కూల్చివేతలు చేపట్టారు. కూల్చిన చోట నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు కేసులు నమోదు చేస్తామని ఆర్ ఐ రవి కుమార్ హెచ్చరించారు..

## రౌడీ సస్పెక్ట్ లకు చేర్యాల సిఐ శ్రీను కౌన్సిలింగ్



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

గత కొన్ని సంవత్సరాల నుండి దొంగతనము ఇతర కేసులలో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన వారిపై హిస్టరీ షీడ్స్ ఉన్న వారిని సోమవారం చేర్యాల పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి యొక్క జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలగాలి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి గత కొన్ని సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడిన వారి యొక్క షీడ్స్ కమిషనర్ మేడం ఆదేశాల మేరకు, వారి యొక్క నేర ప్రవృత్తి ప్రవర్తనను బట్టి షీడ్స్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు. కేడి, డిసి, రౌడీ, సస్పెక్ట్ లు సత్ప్రవర్తనతో ఉన్నవారికి పోలీసుల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ రామన్నపేట మండల పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను స్థానిక సుభాష్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ 45 సంవత్సరాల లో పార్టీ రెండు స్థానాలతో తన ప్రస్తానాన్ని మొదలుపెట్టి ఈరోజు కేంద్రంలో మూడు పర్యాయాలు వరుసగా విజయం సాధిస్తూ ఎన్నో విజయాలు సాధించుకుంటూ భారతదేశాన్ని అత్యున్నత స్థానాలకు చేరుస్తూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల దశ దిశల వ్యాప్తి చేస్తూ పాలన కొనసాగిస్తుందని కొనియాడారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఎన్నో సంచలన విజయాలను అందుకుంటూ పలు రాష్ట్రాలలో విజయం సాధిస్తూ దేశ అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, బిజెపి సీనియర్ నాయకులు మామిడి పద్మా రెడ్డి, దంతూరి సత్తయ్య,గోపగోని ధర్మరాజు, నరేందర్ రెడ్డి, ఐలయ్య,రమేష్, మల్లికార్జున చారి, శివ, యాదగిరి,వెంకట్, నరేష్,వెంకటేష్,( శీను,మధు, రమేష్,లింగస్వామి, శంకర్ రెడ్డి,ప్రవీణ్,సురేష్ ,రమేష్,స్వామి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి విరాళం

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

హుజూర్ నగర్ పట్టణంలోని కోదాడ రోడ్డులోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రెండవ వార్డు ఇంచార్జ్ కోడి ఉపేందర్ యాదవ్ అమ్మ కోడి పార్వతమ్మ 10 వేల రూపాయలు కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అని అన్నారు గుడికి అభివృద్ధికి సహాయం చేసిన కోడి పార్వతమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి,శాలువాతో సన్మానం చేశారు. గతంలో మల్లన్న నగర్ లో అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 8 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి



వార్త 8లో

# శంకర్ నాయక్ అను నేను

### ఎమ్మెల్సీగా శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం
### అభినందనలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు





వార్త 2లో



## 14 మంది మద్యం బాబులకు జైలు శిక్ష

వార్త 8లో



## జర్నలిస్టు రంజాన్ కుటుంబానికి చేయూత ఫౌండేషన్ ఆర్థిక సహాయం

వార్త 8లో

## భీమ జ్యువెల్స్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

శ్రీ రామ నవమి సందర్భంగా భీమ జ్యువెల్స్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ భుక్య సురేందర్ అద్వర్యంలో పలు రామాలయం లలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంచినారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భుక్య సురేందర్ చంద్రశేఖర్ మహేష్ కిషోర్ కార్తీక్ పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

### మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు



వార్త 2లో



## కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన భూక్యా సురేష్ నాయక్

వార్త 8లో

# శంకర్ నాయక్ అను నేను

### ఎమ్మెల్సీగా శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం

### అభినందనలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 7 అక్షిత ప్రతినిధి**

:హైదరాబాద్ శాసనమండలి చైర్మన్ ఛాంబర్లో సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన, నూతనంగా శాసనసభ నుండి ఎమ్మెల్యేల కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ను రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో పార్టీ పెద్దలు కుందూరు జానారెడ్డి,
మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎంపిలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ లు శంకర్ నాయక్ ను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తుంది

### చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశ్


**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ గ్రామ పాదయాత్ర లో భాగంగా, సోమవారం చేర్యాల మండలంలోని ముస్త్యాల, వీరన్నపేట, చుంచనకోట గ్రామాలలో జరిగింది. మొదట వీరన్నపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్, మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రలో పర్యటించారు. గ్రామ అధ్యక్షులు సువర్ణ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటని, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, మండల కోఆర్డినేటర్ మేడ శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కార్క సంతోష్, వీరన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్ణ శ్రీకాంత్,గ్రామ యువజన విభాగం అధ్యక్షులు పెద్దింటి రాకేష్, కొండాపురం మధు, కేసరి నరసింహులు, పొన్నబోయిన ఎల్లయ్య,వివిధ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జిల్లా అధ్యక్షులు మండల,గ్రామ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# దుండిగల్ పురపాలక లో తైబజార్ వేలం పాటకు తేదీ ఖరారు

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక లో మార్చి నెలలో నిర్వహించాల్సిన తైబజార్ వేలంపాఠను ఈ నెల 16న ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు,గత నెలలో నిర్వహించిన వేలంపాటలో ముగ్గురు పాల్గొనగా ఇద్దరు సరైన పత్రాలు సమర్పించని కారణంగా వేలంపాట ను అధికారులు వాయిదా వేశారు,వేలంపాట కు మార్గదర్శకాలు సైతం జారీ చేశారు,వేలంపాటలో పాల్గొనే వారు ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటల వరకు దుండిగల్ కమీషనర్ పేరున లక్ష్య రూపాయల డిడి తో పాటు సాల్వేన్సీ సర్టిఫికెట్ కలిగివుండాలని అప్సేట్ ప్రైస్ ఆరు లక్ష్యలు ఉంటుందని మున్సిపల్ షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు,వేలంపాట ను దక్కించుకున్న వారు వచ్చే సంవచ్చరం మార్చి 31వరకు నిర్ణీత రుసుమును వసూల్ చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు,నిర్దేశించిన మొత్తంలో సగం అమౌంట్ వేలంపాట ముగిసిన మూడు రోజుల్లో చెల్లించాలని,మిగతా మొత్తానికి ఏదైనా జాతీయ బ్యాంక్ పోస్ట్ డేటెడ్ చెక్కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు,షరతులను ఉల్లంగిస్తే పురపాలక సంఘం 2019 ప్రకారం కాంట్రాక్ట్ ను రద్దు చేసే అధికారం మున్సిపల్ కమిషనర్ కు ఉంటుందని తెలిపారు.



# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

### మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు



**మిర్యాలగూడ ఏప్రిల్ 7 అక్షిత ప్రతినిధి :**

జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందు కొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. డిఎస్పి రక్తదాతలకు అభినందనలు తెలిపి మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చరు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలున్నాయని,మీ అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్తకొరత తీరాలంటే అపోహలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశాపత్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ కు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి, ఫౌండేషన్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్, డాక్టర్ బాలాజీ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా దాసరి శ్రీను

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా దాసరి శ్రీను నియమితులయ్యారు. ఖమ్మం నగరానికి చెందిన శ్రీనును ఈ మేరకు నియమిస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చిన్నయ్య రాష్ట్ర అధ్యక్షులు బూర్గుం వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ నియామకపు ఉత్తర్వులు అమలులోకి వస్తాయని తెలిపారు. గత కొన్నేళ్లుగా శ్రీను దళిత ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. సమస్యలపై పోరాడడంలో ముందుంటున్నారు.తనను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా నియమించిన నాయకులు చిన్నయ్య వెంకటేశ్వర్లుకు దాసరి శ్రీను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# యాసంగి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

వరంగల్, అక్షిత బ్యూరో:

యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సహకార శాఖ ,ఐకెపి, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2024 -25 సంవత్సరానికి జిల్లాలో సుమారు 182 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.లక్ష 90 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం, 30 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం.. మొత్తం 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.107 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకేపీ ఆధ్వర్యంలో 60 కొనుగోలు కేంద్రాలు, 2 మెప్మా కొనుగోలు కేంద్రాలు, ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు



కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్య దేవి, డీసీఎస్ఓ కిష్టయ్య,, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మారెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ, మెప్మా డి ఎం సి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి మనబస్తీ మనబడి అభివృద్ధి పనులు సమీక్షించిన కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మన ఊరు మనబడి – మన బస్తీ మన బడి పథకం కింద మంజూరు అయినా పనులు పెండింగ్ సమస్యలపై సంబంధిత ఇంజనీర్ శాఖల అధికారులు , ఎంఈవోలు లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఆర్ వో విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్లు పాల్గొని ఏంఓ ఎంబీ పనుల పెండెన్సీ పై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కింద మంజూరు అయిన పనుల వివరాలు, అడ్మినిస్ట్రేషన్ మంజూరు, పూర్తి వివరాలతో ఎంబి లు సమర్పించవలసిందుగా ఎంఈఓ లు మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ ఇ ఈ ఇజ్జగిరి, ఆర్ అండ్ బి ఈ ఈ,సంబంధిత శాఖల అధికారులు స్కూల్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ లో దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వం..

## రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయేలా పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం. ఆర్థిక ఇబ్బందులున్న సంక్షేమ పథకాలకు పెద్దపీటశేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూనగర్ లోని రేషన్ షాప్ లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం అయ్యిందని దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రజాప్రభుత్వం అని రాష్ట్రంలో ప్రతి పేద, మధ్య తరగతి



కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కేవన్ రాములు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, శ్రీకాంత్, కుమార్, రంజిత్, నాని, ఎల్లదాస్, దస్తగిర్, జగదీశ్, రాకేష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయం

– అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కృష్ణయ్య అనారోగ్యంతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసీ రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్



దేశబోయిన మల్లమ్మ, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు జనగాం సత్యనారాయణ, మాజీ వార్డ్ సభ్యులు అంతటి రాజు, కాటం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి శంకరయ్య, రూపని ఎల్లయ్య, ముడుపు యాదిరెడ్డి, దొంద యాదయ్య, వట్టిపల్లి మల్లేష్, దేశ బోయిన మల్లేష్ యాదవ్, మంకాల లింగస్వామి, నోముల రాము, అంశల శ్రవణ్ కుమార్, దేవి రెడ్డి లింగారెడ్డి, కూరాకుల సురేష్, గోలి మహేష్, చిరుగొని శ్రీశైలం, చెరుకు శ్రీకాంత్, గోలి సురేష్, వడ్డేపల్లి శివ ప్రసాద్, వెన్నపూసల శ్రీశైలం, గుర్రం అంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివ కుమార్, బైకానీ స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీఎదుగుదలకు పట్టుకొమ్మలు కార్యకర్తలే

రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

సోమవారం రోజు గచ్చిబౌలి డివిజన్,నానక్ రామ్ గూడ గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ మరియు బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు,ప్రతి కార్యకర్త 14 వ తారీకు లోపు వారి ఇంటిపై బీజేపీ జెండా ఆవిష్కరించాలని కోరారు, కాంగ్రెస్ ,బి.ఆర్.ఎస్ నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి, కాషాయ జెండా ఎగరవేయాలన్నారు, అతి తక్కువ సమయంలో తీవ్ర వ్యతిరేకత మూట గట్టుకున్న చరిత్ర ఒక్క కాంగ్రెస్ పార్టీ దక్కుతుందన్నారు, ఇలాంటి సమయంలో మన



బూత్ స్థాయి నాయకులు బూత్ లోని ప్రతి ఒక్కరికి వైఫల్యాలను ఎత్తిచూపుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్, గరిబ్ కళ్యాణ్, కిసాన్ సమ్మాన్ నిధి, ముద్ర యోజన,అటల్ పెన్షన్ యోజన, అగ్నిపథ్, ఇలా ఎన్నో పథకాలు ఉన్నాయని వాటిని ప్రజలకు వివరించి, అవగాహన కల్పించి అందరూ వినియోగించుకునేలా చూడాలని సూచించారు, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలలో పదికి పది కార్పొరేషన్లు గెలవాలన్నారు, భారతీయ జనతా పార్టీ విజయ పథంలో నడుస్తుందన్నా కేవలం బూత్ స్థాయి కార్యకర్తల వలన మాత్రమే అని, ప్రతి కార్యకర్త ఒక యోధుడని కొనియాడారు , ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివాసింగ్ , కో కన్వీనర్ మణిభూషణ్ , మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, స్వామి గౌడ్, నరేందర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, తిరుపతి, రాజు, శ్రీను, యాదగిరి, గోవింద్, శ్రీకాంత్ రెడ్డి, బబ్లూ సింగ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా కృష్ణమూర్తిచారి అన్నసమారాధనకి బియ్యం సమర్పణ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శ్రీరామనవమి సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు,కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున బీహెచ్ఈఎల్ శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో బియ్యం అన్న ప్రసాదం కొరకు ఇవ్వడం జరిగింది, ఈఎస్ఐ హాస్పిటల్ శ్రీ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల కొరకు అర క్వింటాలు బియ్యం అన్నప్రసాదం కోసం ఇవ్వడం జరిగింది అలాగే భజన బృందం కొరకు 2500 రూపాయలు ఇవ్వడం జరిగింది, రామచంద్రపురం శ్రీ రామాలయంలో అర క్వింటాలు బియ్యం అన్న ప్రసాదం కొరకు ఇవ్వడం జరిగింది, 111 డివిజన్ రామచంద్రపురం లో ఎం. ఐ. జి కాలనీ శ్రీ రామాలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో పాల్గొనడం జరిగింది అలాగే బిహెచ్ఇఎల్ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ ఆలయంలో మరియు భారతి నగర్ 111 డివిజన్ లోని శ్రీరామాలయాలలో శ్రీరామనవమి



వేడుకల్లో పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఆ సీతారాముల వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, అంజయ్య చారి, సాయి హర్ష చారి, సునంద, సుజాత, సావిత్రి, అనిత, వసంత, శ్రావ్య, గ్రీష్మ, శిశిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు





**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

శ్రీరామ నవమి పండుగ సందర్భంగా, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఆదివారం చేర్యాల పట్టణ మరియు మండల పరిధిలోని ముత్యాల నాగపురి చుంచనకోట వెచరేణి తదితర గ్రామాల్లో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం జరపగా, ఆకునూరు గ్రామంలోని రామాలయ సన్నిధిలో అర్చకులచే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలను పిఏసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి దంపతుల ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు మరియు ఉల్లెంగల సేవ ట్రస్ట్ చైర్మన్ ఏకానందం, ఏఎంసి మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం కుటుంబ సభ్యులతో కలిసి భైరవభట్ల సీతారామయ్య పంతులు సమక్షంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు యువకులు గ్రామస్తులు భారీగా కళ్యాణోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను సేకరించినారు.

# ప్రభుత్వ సీకేయం కళాశాలలో ఓడిలను రద్దు చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ దేశాయిపేట్ సి కె యం కళాశాలలో ఇటీవల ఇటీవల ప్రభుత్వ పరం కాగా ఓడి మీద వచ్చిన టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి సీకేఎం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కి పూర్వ విద్యార్థులు వినతి పత్రం సమర్పించారు. కనీసం 200 మంది విద్యార్థులు కూడా లేని సీకేఎం కళాశాలలో ఓడి రెన్యువల్ కు స్వయంగా కళాశాల తరపున అఫీషియల్ లెటర్ ను పేర్లతో సహా గవర్నమెంట్ కు పంపడం ఎంతవరకు కరెక్ట్ అని కళాశాల పూర్వ విద్యార్థులు ఇన్చార్జి ప్రిన్సిపల్ ని కళాశాల యాజమాన్యాన్ని లెటర్ రూపకంగా అడిగినారు వెంటనే అదే కాలేజీ యాజమాన్యం వీరి ఓడీ లను రద్దు చేయమని గవర్నమెంట్ కి అఫీషియల్ లెటర్ ని పంపించాలని పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి సంఘాలను ఆశ్రయించి ఈ విషయాన్ని మీడియా దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి అలాగే హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వీరి అక్రమ ఓడీలను రానున్న రద్దు పరిచే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన మాస్కుల శివ,వినోద్,చరణ్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం... కళ్యాణం

## శ్రీరామ నామస్మరణతో మారు మోగిన మండపాలు

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:**

శ్రీరామనవమి వేడుకలను మండలంలో ఆదివారం మాడ్గులపల్లిమండలంలోనివివిధ గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తోపుచర్ల, పాములపాడు, చిరుమర్తి, బొమ్మకల్, పోరెడ్డిగూడెం ఇస్కబావిగూడెం గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు కన్నులపండగగా నిర్వహించారు.ఇస్కబావిగూడెంగ్రామం లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సీతారామునికళ్యాణంఅంగరంగవైభవంగాజరిగింది.పురోహితులుబ్రారువాది మహేష్ శర్మ ఆధ్వర్యంలో రామునికి ఒడుగు ధరించి వేదమంత్రాలు నడుమసీతారాముల కళ్యాణం కమనీయంగా రమణీయంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ కేతనపల్లి రేణుక-యల్లారెడ్డి దంపతులు సీతారామునికి పట్టు వస్త్రములు పుస్తే మెట్టెలు పూజసామాగ్రి సమర్పించారు. పాలుట్ల బాబయ్య-సునీత, తంగేళ్ల సీతారాంరెడ్డి-లలిత, మొల్లాల శ్రీనివాస్ రెడ్డి-వినోద దంపతులు పెండ్లి పిఠాలపై కూర్చొనిసీతారాములకళ్యాణం జరిపించారు.తోపుచర్ల గ్రామంలోనిశ్రీ ఆంజనేయస్వామిదేవాలయంలోనిర్వహించిన సీతారామ కళ్యాణం సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీ.శే.ఎరెడ్ల పెద్ద రామచంద్రారెడ్డి -రాములమ్మ జ్ఞాపకర్థంగా కుమారుడు డాక్టర్ ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి- కోటమ్మ దంపతులు రూ. 45వేల విలువైన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల ఇత్తడి విగ్రహాలు పూజ సామాగ్రిని అందజేశారు. డాక్టర్ ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి-కోటమ్మ, డాక్టర్ వంటేద్దుసైదిరెడ్డి-శివాని దంపతులు పెళ్లి పీటలపై కూర్చొని సీతారాముల కళ్యాణం నిర్వహించారు. పాములపాడు గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవ సందర్భంగా తాజా మాజీ ఎంపిటిసి యాతం కళింగారెడ్డి- వనిత దంపతులు పెళ్లి ఫోటోలు పై కూర్చుని సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. డీజే సౌండ్ కోలాట భజన నృత్యాల నడుమ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. అంగరంగ వైభవంగా నిర్వహించిన





సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి శోభాయాత్రలో నిమ్మల నవీన్ రెడ్డి,పాలుట్ల బాబయ్య, కల్లూరి వెంకట్ రెడ్డి,జెర్రిపోతు ల రాములుగౌడ్,మంచికంటి నాగిరెడ్డి, మొల్లాల కృష్ణారెడ్డి, కట్టా ఆనంతారెడ్డి, పోతురాజు శ్రీనివాస్, మంగ యాదగిరి కసిరెడ్డి.బిక్షంరెడ్డి తదితరులుపాల్గొనిమాట్లాడుతూ సీతారాముని పవిత్ర బంధాన్ని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గ్రామ ప్రజలకు సీతరాముని ఆశీస్సులు సదా ఉండాలని ఆకాంక్షించారు.



# అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పాదయాత్ర కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా...!

## మూడు రోజులలో దీక్షా శిబిరం వద్ద స్పష్టమైన ప్రకటన చేస్తామని...ప్రకటించిన అధికారులు...!!

## ఈ నెల 11 వరకు స్పష్టమైన ప్రకటన చేయకుంటే నేషనల్ హైవే ను వందలాది మంది ప్రజలతో దిగ్బంధిస్తాం...!!!

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మిస్తున్న... బైపాస్ రోడ్ పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని... సిపిఎం పార్టీ పట్టణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో... బాణాపురం ఇందిరమ్మ కాలనీ సిపిఎం దీక్షల శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు.. వందలాది మంది సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాదయాత్ర నిర్వహించి.... జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాకారులు డప్పు చప్పులు కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నారు. పాదయాత్రను సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు జెండా ఊపి ప్రారంభించారు.

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా... సిపిఎం శ్రేణులు ఎర్రజెం డాలతో కలెక్టరేట్ ప్రాంతాన్ని ఎరుపెక్కించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత ఎన్ హెచ్ అధికారులతో ధర్నా వద్ద మాట్లాడించారు. ఎన్ హెచ్ అధికారులు మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉండడంతో సిపిఎం శ్రేణులు తీవ్రంగా మండిపడ్డారు. దీంతో జిల్లా కలెక్టరేట్ చాంబర్ లో ఉన్న జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఇతర ఉన్నతాధికారులతో సిపిఎం ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. దీంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించుకొని మూడు రోజులలో సిపిఎం చేపట్టిన దీక్షా శిబిరం వద్దకు వచ్చి ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ధర్నా శిబిరం వద్ద ఎన్ హెచ్ ఏఈ వెంకటేష్..ప్రజల సమక్షంలో మాట్లాడి తెలియజేశారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ... నేషనల్ హైవే అథారిటీ అధికారుల అనాలోచిత నిర్ణయం ఫలితంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని... సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద 72 రోజుల నుండి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో సంబంధిత ప్రభుత్వ ఉన్నత అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే ఎంపీలకు తెలియజేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు నేషనల్ హైవే అథారిటీ డిఈ బాధ్యతారాహిత్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా మాట్లాడడం మానుకోవాలన్నారు. ప్రమాద స్థలం అని గుర్తించినప్పుడు ఆలోచించుతామని మాట్లాడడం సమంజసం కాదన్నారు. ప్రజలు చనిపోతేనే ప్రమాద స్థలమని గుర్తిస్తారా అని నిలదీశారు. నిత్యం రద్దీగా వివిధ గ్రామాలకు లింకు రోడ్డుగా ప్రధాన రహదారిగా ఉన్నటువంటి ఈ రోడ్డు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని... సుమారు పదివేల మంది ప్రజలకు అండర్ పాస్ బ్రిడ్జి ఉపయోగపడుతుందన్నారు. అభివృద్ధి ప్రజలకు ఉపయోగపడేలా తగిన ప్రణాళిక రూపొందించాలి...!జాతీయ రహదారులు నిర్మాణం చేస్తున్నప్పుడు స్థానిక ప్రజలకు ఆటంకం లేకుండా రోడ్లు నిర్మాణం చేసేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని సంబంధిత అధికారులు వాస్తవాలను గ్రహించాలని అన్నారు. అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగేంతవరకు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అంతవరకు సిపిఎం పార్టీ ప్రజా ఆందోళనలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈనెల 11 వరకు దీక్షా శిబిరం వద్దకు వచ్చి జిల్లా ఉన్నత అధికారులు స్పష్టమైన ప్రకటన చేయకపోతే జాతీయ రహదారిని వందలాది మందితో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, బోడ నరేందర్, భూక్య చందు నాయక్, చిట్యాల సోమన్న, ఎండి అజారుద్దీన్, బిట్ల గణేష్, సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నే వెంకటమల్లయ్య, పల్లెర్ల లలిత, మంగ బీరయ్య, బొట్ల శ్రావణ్, బూడిది ప్రశాంత్, పాము కుంట్ల చందు, ధరావత్ మహేందర్, భూనాద్రి వెంకటేష్, ఎర్ర రజిత, జయ, ఎండి గౌసియా, నాజియా, మల్లేష్, అంజయ్యా, యాకయ్య, శివ, అంజమ్మ, పద్మ, వసంత, నీలిమ, మమత, సుగుణ, హరీష్, సంపత్, ఎల్లయ్య, సైదులు, విజేందర్, మధు, సిద్ధమ్మ, పారిజాత, రేణుక, మానస, స్వప్న, లావణ్య, మతం సాయిప్రసాద్, మల్లేష్, రాజు, ఉపేందర్, సుధాకర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.





# జై బాపు! జై భీమ్! జై సంవిధాన్!

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలం రసులాబాద్ అయినా పూర్ తపస్ పల్లి గ్రామాలలో పాదయాత్రలో భాగంగా జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామంలో తొలుత అంబేద్కర్,గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్,మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామాల్లో పర్యటించారు. వివిధ గ్రామ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడంసిగ్గుచేటని, ప్రధాని మౌనం వహించడం పట్ల కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం దేశంలోని అన్నిరాష్ట్రాలలోపాదయాత్రగా పర్యటిస్తుంది. ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనలతో సిద్దిపేట జిల్లాలోపాదయాత్రగా పర్యటిస్తుంది ఏఐసిసి, టీపీసీసీ పిలుపుమేరకు ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనలతో సిద్దిపేట జిల్లాలో పాదయాత్ర కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల మరియు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ, నాయకులు ,కార్యకర్తలు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న రాజ్యాంగాన్ని కూని చేసేందుకు సిద్ధమవుతున్న బిజెపి నాయకత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను ,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో పోసాన్ పల్లి గ్రామంలో ఇప్పటికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది అనడంలో ఎలాంటి సంశయోక్తి లేదు. ఇలాగే కాకుండా కొమురవెల్లి మండలం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడవాలని ఆశించుకుందాం. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి,సహాయ కోఆర్డినేటర్ భూమని బాల్ రాజు,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ , పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివాస్, కాయిత మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సానాది భాస్కర్, మండల బి.సి సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరుపుల కృష్ణ, కిసాన్ సేల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య, సేవాదళ్ అధ్యక్షులు బుడిగ అశోక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవరాయ రాజలింగం, మండల ఆర్గనైజర్ జంగని రవి,మండల కార్యదర్శులు పంజాల మల్లేశం, స్వాములపల్లి రమేష్,సార్ల లింగం,రాకం ప్రభాకర్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చంచు శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, ఉపాధ్యక్షులు వంగ ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి మల్లిఖార్జున్, కార్యదర్శి ఉప్పల వంశీ కృష్ణ,ఐనాపూర్ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, రసూలాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు, జనగాం శ్రీకాంత్,ఐనాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య, తపాస్పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు,గురువన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి చంద్రం, బురుగు గణేష్ గౌడ్, మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, మహిళ నాయకురాలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రజావాణికి 50 దరఖాస్తులు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి .

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి రాంబాబుతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 50 ఫిర్యాదులు సమర్పించారని, శాఖల వారిగా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క తీమ్ "ఆరోగ్యకరమైన ప్రారంభం- ఆశాజనక భవిష్యత్తు" తల్లులు మరియు నవజాత శిశువులు ఆరోగ్యం, మనుగడను మెరుగు పరచడంపై దృష్టి పెడుతుందని కలెక్టర్ తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి బాడీ చెకప్ చేసుకోవాలని ,మనం తినే ఆహారం బట్టి మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం గురించి ,గుడ్ హ్యాబిట్స్ పై ప్రజలకు తెలిసే విధంగా ప్రచార కార్య క్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ కు ఆదేశించారు. ప్రభుత్వం కూడా ప్రజా ఆరోగ్యం పై పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లోని అన్ని శాఖల ఉద్యోగుల కొరకు కలెక్టరేట్లో హెల్త్ క్యాంపు నిర్వహించి అందరి ఆరోగ్య పరీక్షలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎండాకాలం సందర్భంగా ఎండలు బాగా ఉన్నాయని అందరూ క్యాప్స్ ధరించాలని ఎక్కువగా ఫ్లూయిడ్స్ వాడాలని ఉద్యోగులు తమ వెంట వాటర్ బాటిల్స్ తప్పక ఉంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద , పనికి ఆహర పథకం జరిగే ప్రాంతాలలో కూలీలకు తప్పక త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్, స్కూల్స్ ,అంగన్వాడి కేంద్రాలు అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పాలన అధికారులుగా పనిచేయడానికి ఆసక్తి కలిగిన మాజీ విఆర్వోలు, వీఆర్ఏలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ తెలిపారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పరిష్కరించడంలో కొన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవడం లేదని, మొత్తం జిల్లాలో ఇప్పటివరకు ప్రజావాణి ద్వారా 3462 దరఖాస్తులు రాగా వాటిలో 2780 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని 682 దరఖాస్తులు వివిధ కారణాల వల్ల పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డిపిఓ 89, ఎంప్లాయిమెంట్ అధికారి 22 డిటిడిఓ 13 దరఖాస్తులు పోలీసు శాఖ వారి 52 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రజావాణిలో ఆరు దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అధికారులు ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై నిషేధం కలెక్టరేట్ లోని అన్ని శాఖలు అమలు పరచాలని ప్లాస్టిక్వాడకంవలనపర్యావరణాన్నికలుషితంచేస్తాయిఅలాగేవన్యప్రాణాలకు ప్రమాదం కలిగిస్తాయి కావున ప్లాస్టిక్ నిషేధాన్ని అందరం అమలుపరచాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్పిసిఈఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, డిఎంహెచ్వో కోటాచలం, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిటిడిఓ శంకర్ ,డి సి ఓ పద్మ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీష్ రెడ్డి, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ,ఇండస్ట్రియల్ అధికారి సీతారాం నాయక్ ,ఫిషరీస్ అధికారి నాగులు నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డిడిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, హౌసింగ్ పిడి గణపతిలు ప్రజల నుండి పలు సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో వివిధ శాఖల వారీగా స్వీకరించిన దరఖాస్తులు 93 కాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై 41 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించిన 52 దరకాస్తులు స్వీకరించారు. ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ నుండి జిల్లాకు వచ్చిన వినతులు సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని , లేని పక్షంలో సంబంధిత దరకాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వారం వారం నిర్వహించే ప్రజావాణి లో ప్రజలు వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రీవెన్స్ లాగిన్ లో ఎక్కువ మొత్తం పెండింగ్ లో ఉన్న శాఖ అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవి తాగునీటి సమస్యలు ఎక్కడా సమస్య రాకుండా అప్రమత్తంగా ఉంటూ, తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి ఏర్పడితే ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టాలని, ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మంచి నీరు వృథా చేయొద్దని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారువేసవి కాలంలో తీవ్రంగా ఎండ ప్రభావం ఉన్నందున ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆదేశించారు. జిల్లాలో పొలాలకు సాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సూచించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యుడు ముత్యాల ప్రకాశంకు ఘన నివాళులు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తీగల బంజర కి చెందిన సీనియర్ గ్రామీణ వైద్యులు ముత్యాల ప్రకాశం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఖమ్మం నగర ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు ఎండి జనరల్ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు వారి కుమారులు గ్రామీణ వైద్యులు ముత్యాల ప్రసాద్ రవి ను కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కొందరి స్వార్థం కోసం రజక సంఘాన్ని రెండు ముక్కలు చేశారు...!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని... బచ్చన్నపేట పాత రజక సంఘంలో ఈ మధ్యకాలంలో ఏర్పడిన కొత్త రజక సంఘం... వీరనారి చాకలి ఐలమ్మ రజక సంఘం నుండి మిల్లాపురం సభ్యులు మినహా... మిగతా వారందరూ పాత రజక సంఘంలో చేరడం జరిగింది...! కొన్ని నెలల క్రితం కొంతమంది వ్యక్తిగత కక్షల కారణంగా... వ్యక్తిగత కోపాలు ద్వేషాల వల్ల రజక సంఘాన్ని రెండు ముక్కలుగా చేశారు. ఒకరిద్దరి స్వార్థంతో మిల్లాపురం చెన్నయ్య, మిల్లాపురం సిద్దులు, పోచంపల్లి శ్రీను (ముంబయ్), పోచంపల్లి వెంకట్ ( ఆర్టీసీ ) ఈ నలుగురు వ్యక్తులు కలిసి ఒకటిగా కలిసి ఉన్న రజక సంఘాన్ని... కుటుంబాలలో కూడా వైరాన్ని పెంచి రజక సంఘాన్ని రెండుగా వేరుచేసి తండ్రి కొడుకులు మధ్య... అన్నదమ్ముల మధ్య... ఉన్న కాస్త కోపతాపాన్ని ద్వేషంగా శత్రుత్వంగా చేశారు. బచ్చన్నపేట గ్రామంలోని కుల మత పెద్దమనుషుల ఆధ్వర్యంలో... బచ్చన్నపేట దుర్గమ్మ గుడి సన్నిధిలో నిజాల్ని విడిపించుకుని ఇక్కడ పాత రజక సంఘంలో ఉన్న వ్యక్తులపై చేసిన ఆరోపణలన్నీ తప్పని... సంఘం లోని సభ్యులు ఎలాంటి తప్పులు పొరపాటు చేయలేదు అని నిరూపించుకొని... గ్రామ పెద్దలచే... సంఘంలోని సభ్యులు పై వీళ్ళు చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలు అని తేటతెల్లమయింది. మిల్లాపురం సభ్యులు మినహా బచ్చన్నపేట రజక సంఘం... మూడు పాల్లు అందరూ ఏకమై పాత సంఘంలోనే కొనసాగుతున్నామని...పోచంపల్లి శ్రీనివాస్, పెనిమిల్లి వెంకటేష్, దేవరకొండ రమేష్, దేవరకొండ వెంకటేష్, బలరాములు, తదితరులు తెలిపారు.



# ఇసుక కాసుల ఇష్ట రాజ్యం

## బొంరాస్ పేట్ మండలంలో ఇసుక అక్రమ రవాణాను వెంటనే ఆపాలి

## ప్రజా సంఘాల డిమాండ్

## అక్రమ ఇసుక వ్యాపారం సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ప్రజా సంఘాల పిర్యాదు.

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**



కొడంగల్ నియోజకవర్గం లోని బొంరాస్ పేట్ మండలంలో అక్రమ ఇసుక వ్యాపారాన్ని వెంటనే అరికట్టాలని, అక్రమ ఇసుక వ్యాపారాన్నికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం - సీఐటీయూ - ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం, ఎల్ హెచ్ పి ఎస్ - ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం - కే ఎన్ పి ఎస్ - మైనారిటీ హక్కుల పోరాట సమితి. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బొంరాస్ పేట్ తహసీల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాఎం. వెంకటయ్య, అబ్దుల్ వాహబ్, బుస్స చంద్రయ్య, కొత్తూరు చెంద్రయ్య మాట్లాడుతూ.. బొంరాస్ పేట్ మండలంలో గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక మైనింగ్ వ్యాపారము విచ్చలవిడిగా కొనసాగుతుందని సంబంధిత అధికారులు అట్టి ఇసుక అక్రమాలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని దురదృష్టకరమన్నారు. ఈ ఇసుక వ్యాపారము పోలీస్, కొంతమంది రెవిన్యూ అధికారుల కనుసన్నుల్లో నడుస్తుందని వారు ఆరోపించారు, కొడంగల్ లో అభివృద్ధి పేరుతో తాసిల్దార్ గారి దగ్గర రెండు ట్రాక్టర్ల లేదా టిప్పర్స్ పర్మిషన్ టోకన్స్ తీసుకొని 100 ట్రాక్టర్ల లేదా టిప్పర్స్ అక్రమంగా అమ్ముకుంటున్నారని అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారాన్ని నియంత్రించవలసినటువంటి ఎస్ఐ,మైనింగ్ మరియు కింది స్థాయి రెవెన్యూ అధికారులు అక్రమాలకులతో కుమ్మకై చూసి చూడనట్లు వ్యవరించడం దుర్మార్గం అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారం వల్ల భూగర్భ జలాలు అంతరించిపోవడం, వరదలు రావడం, సారవంతమైన నేలలు పాడవడం, పర్యావరణ దెబ్బతినడం వంటి అనార్థాలు జరుగుతున్న వాటన్నిటినీ కాపాడవాసిన అధికారులు కాసులకు కక్కుర్తిపడి అక్రమాలకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు అనేక ట్రాక్టర్లు ట్రిప్పర్లు అక్రమంగా పోలీస్ స్టేషన్,రెవెన్యూ కార్యాలయాల ముందు నుంచి సరఫరా చేస్తుంటే పట్టించుకోవడంలేదని అన్నారు. ఇలా నియంత్రించవలసిన అధికారులే అక్రమార్కులకు కొమ్ము కాస్తే భవిష్యత్తులో పోరాటం తప్పదన్నారు.ఇప్పటికైనా ఈ అక్రమ ఇసుక వ్యాపారంపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేనియెడల బొంరాస్పేట్ తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హేచ్చరించడం జరిగిందిఈ కార్యక్రమంలో నాయకులు ముస్తఫా, లక్ష్మయ్య, సుభాష్, అనంతయ్య, రత్నం, మల్లప్ప, బలప్ప తులజానాయక్, నరేందర్, వెంకటయ్య,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

. సోమవారం రోజు ఉదయము తారానగర్ వీకర్ సెక్షన్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనందు విద్యార్థులకు చందానగర్ లో గల స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్మిత దంత వైద్యశాల వైద్యుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,టూత్ పేస్టులు, బ్రష్ లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా దంతక్షయం, దంతాల కోత, చిగుళ్ళ ఇన్ ఫెక్షన్, సూక్ష్మ క్రిములు లేదా బాక్టీరియా వలన దంతవ్యాధుల బారిన పడుతుంటారు. దీనికి కారణాలు చక్కెర అధికంగా ఉన్న ఆహారము తీసుకోవడం వలన, అధిక వేడి లేదా చల్లని పానీయాలు తీసుకోవడం వలన, దంతాలను సరిగా శుభ్రపరచక పోవడం మొదలైనవి. ప్రతి ఒక్కరూ ఉదయము, సాయంత్రము తప్పనిసరిగా రెండు పూటలా బ్రష్ చేసుకోవాలి. ఆహారం తిన్న వెంటనే నీటితో నోటిని పుక్కిలించి దంతాలను సంరక్షించుకోవాలిలి " అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 1949 ఏప్రిల్ 7వ తారీఖునుండి ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచం ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టడం, చేపట్టవలసిన నివారణా చర్యలపై ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు ఒక ప్రత్యేక నినాదంతో ఈ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు ఈ థీముయొక్క ప్రధాన ఉద్దేశ్యం తల్లులు మరియు నవజాత శిశువుల ఆరోగ్యం మరియు మనుగడలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం. మాతా, శిశువుల సంరక్షణ, సంక్షేమముయొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడమే అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, విధాన నిబద్ధత, ఆరోగ్య కార్యకలాపాలపై పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేయడం, ఆరోగ్య కార్యకర్తల సాధికారత, యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ద్వారా అందరికి ఆర్థిక, ఆరోగ్య సేవలు పొందే అవకాశం కల్పించే వ్యూహంగా లక్ష్యాలు ఏర్పరచుకొని పనిచేస్తుంది" అని అన్నారు. పర్యావరణంలో వస్తున్న పెను మార్పుల వలన మారిన జీవనశైలితో మానవులు అనేక వ్యాధుల బారిన పడి ఆర్థిక మరియు ప్రాణ నష్టములు కూడా జరుగుతూ ఉన్నాయి. బిఆరోగ్యమే మహా భాగ్యము కావున మానవుడు సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలిగే అవకాశం ఉంటుంది కాబట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే నిత్య వ్యాయామం, ధ్యానం చేయడంతో పాటు తాజా ఆకుకూరలు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ లాంటి బలవర్థకమైన మరియు అధికంగా పీచు పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండటంతో పాటు ఎక్కువగా నూనె వాడకాన్ని తగ్గించి, జంక్ ఫుడ్లను తినడం మానివేసి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...!

## ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను స్వీకరించారు.అందులో కొన్ని దరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయి.బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామం పరిధిలోని రామచంద్ర గూడెం లో 10 సంవత్సరాల క్రితం రైతులు 60 ఎకరాలలో నీలగిరి చెట్లు సాగు చేస్తున్నారు. తద్వారా పరిసరాల్లోని సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయ భూములకు వేసుకున్న బోర్లలో నీరు ఇంకి పోతున్నదని, చెట్లు తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దేవరపల్లి మండలం కు చెందిన గోలి సోమిరెడ్డి వారసత్వ భూమి సర్వే నెంబర్లను సరిచేయాలని దరఖాస్తును అందించారు.లింగాల గణపురం మండలం నేలపోగుల రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 435/ 4 లోని 20 కుంటల భూమి, ఇల్లు ను తల్లి భూలక్ష్మి అక్క స్వరూప కు పట్టా చేసిందని, వారసత్వ హక్కుగా తనకు రావలసి ఉన్నదని తనకు న్యాయం చేయవలసిందిగా పసునూరి సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామానికి చెందిన వారాల వెంకట నారాయణ తండ్రి యాదగిరి సర్వేనెంబర్ 56/ బి/ 1 లో ఒక ఎకరం 22 కుంటల వారసత్వ భూమి 2000 సంవత్సరం నుండి ధరణి వచ్చేనాటికి పట్టా ఉందని, ధరణి పట్టా పుస్తకంలో అసైన్డ్ భూమి అని నమోదయినందున మార్పు చేయగలరని దరఖాస్తు అందించారు.లింగాల గణపురం మండలం సిరిపురం గ్రామానికి చెందిన బొడిగ లక్ష్మయ్య భూమి సర్వే నెంబర్ 230/ 82 లో హై టెన్షన్ లైను కొరకు సర్వే చేసి నిర్మాణం చేస్తున్నారని, పరిహారం కొరకు సంప్రదించగా భూమి పక్క రైతులదని పరిహారం అందకుండా అధికారులు జాప్యం చేస్తున్నందున పాస్ బుక్ పరిశీలించి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన 43 దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖలకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ డే లో ఆర్డిఓ గోపిరామ్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని హనుమంత నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

## సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్



**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి :**

గ్రామపంచాయతీ పనిచేసే కార్మికుల బకాయి వేతనాలను చెల్లించాని సోమ వారం మాడ్గులపల్లి మండల ప్రజాపరి షత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎంపిడిఓ నీలకంఠస్వామికి వినతి పత్రంతో పాటుసమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో గ్రామపంచాయతీ కార్మికుల బ్రతుకులు మారుతాయని ఆశప డ్డారని, కానీ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన్నప్పటికీ గ్రామ పంచాయతీలో కార్మికులకు మూడు నెలల నుంచి 8 నెలల వరకు వేతనాలు బకాయి ఉన్నాయని ఈవిషయమై పలుమార్లు ఎంపీడీఓ, ఎంపీఓ, జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ, కమిషనర్ లకు పలు రకాలుగా వినతి పత్రాలు ఇవ్వటం జరిగినప్పటికి ఫలితం కనిపించడం లేదన్నారు. ఎన్నికలకు ముందు గ్రామపంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి కనీసవేతనం రూ 18వేలు ఇస్తానని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనా పాలకులు గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇదే మాదిరి కాలయాపన చేస్తే ఈ నెల 19 నుంచి సమ్మె చేసేందుకు కార్మికులంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కంభంపాటి పరుశరాములు, గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షుడు నర్సయ్య, కార్మికులు బొమ్మపాలెం వెంకటయ్య, శ్రీను,జానయ్య, సైదులు ,అర్జున్, దాసు, లింగయ్య ,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి



**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

రైతులు ఆరుగాల శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని లక్ష్యంతో ఐకెపి నా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలం గారకుంటపాలెం డి ఆర్ డిఎ -సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన రైతులు కోనుగోలు కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ రైతులునాణ్యత ప్రమాణాలతోకూడినధాన్యాన్ని కొనుగో లు కేంద్రానికితీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను పొందాలన్నారు. కొనుగోలు కమిటీ సభ్యులు సీరియల్ ప్రకారం వ్యవసాయ విస్తరణ అధికారిధ్రువీ కరించినధాన్యాన్ని మాత్రమేతూకంవెయ్యాలన్నారు. కేంద్ర ంలో కొనుగులు చేసిన ధాన్యానికి మిల్లునుండి ట్రక్ శిట్స్ తెచ్చుకుని ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసి డిఎం కార్యాలయంలో బిల్స్ సబ్మిషన్ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలోమండల తహాశీల్దార్ సురేష్ కుమార్ డిఆర్డిఏ, డిపిఎం డిఎస్ఎన్ బెనర్జీ,ఎపిఎం బాషపాక చంద్రశేఖర్, ఆర్ఐనాగయ్య, సీసీపి.నాగయ్య, విఓఅధ్యక్షురాలు శివలీల,ఎఈఓవేణుగోపాల్,విఓఎ సోమయ్య, మార్కెటింగ్ ఎస్ సి ఆర్ పి నాగలక్ష్మి,విఓఎ లు,సంఘబంధం కొనుగోలు కమిటీ సభ్యులు,రైతులు, హామాలీలుతదితరులు పాల్గొన్నారు.

# 14 మంది మద్యం బాబులకు జైలు శిక్ష

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ట్రై సిటీ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ట్రాఫిక్ పోలీసులకు డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో 95వాహనదారుల్లో 14 మంది వాహనదారులకు రెండు చొప్పున జైలు శిక్ష విధిం చగా మరో ఇద్దరికీ సామాజిక సేవ చేయాల్సింది న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. అలాగే మరో 75 మంది వాహనదారులు న్యాయమూర్తి జరిమానా విధించారని ట్రాఫిక్ ఏసీపీ సత్య నారాయణ వెల్లడించారు. మద్యం సేవించి వాహనము నడపటం నేరమని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు చిక్కితే జైలు జీవితం తప్పదని ఏసీపీ వెల్లడించారు.

# జర్నలిస్టు రంజాన్ కుటుంబానికి చేయూత ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ముచ్చర్ల కు చెందిన జర్నలిస్ట్ షేక్ రంజాన్ ఇటీవల మృతి చెందడంతో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భార్య నసిమా కు ఆర్థిక సహాయం 15,000/- రూ పాయలు అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఖమ్మం 3 టౌన్ సిఐ దోమల రమేష్ సామినేని సత్యం మేడ్చెర్ల సంపత్ శ్రీధర్ చౌదరి అందించారు. వారికి రంజాన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు ఏరువాక సతీష్ మాతృమూర్తి ఏరువాక పద్మ కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ వారి ఇంటికి స్వయంగా వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి తనవంతు గా 50 కేజీల బియ్యం 2000/- నగదు అందించారు.సతీష్ వాళ్ళ నాన్న కి కంటి చూపు తక్కువ ఉండటం వల్ల కళ్ళు కనిపించట్లేదు మంచి ఆసుపత్రిలో ఆపరేషన్ చేపిద్దామని వారికి ప్రభుత్వ పింఛన్ కూడా వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షులు పిల్లికండ్ల శేఖర్ పాలేర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రద్యుమ్న చారి గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతులపాటి వెంకటేశ్వర్లు మాజీ వార్డు మెంబర్ సంపసాని తిరపయ్య రాచకొండ పెద్ద రాంబాలు చిన్న రాంబాలు కుంచాల రవి పిల్లికండ్ల మహేష్ జెసిబి సంకబుడ్డి లింగయ్య శేషిరెడ్డి అంతోటి నవీన్ కుక్కల అశోక్ అనిపిడి ఉపేందర్ పంపుల నాగేశ్వరరావు వీరబాబు విజయ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రా శ్రీకాంత్ కి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సీనియర్ సిపిఎం నాయకుడు యర్రా శ్రీకాంత్ పార్థీవ దేహం మీద పూల మాలలను ఉంచి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవి కృష్ణారావు ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య సీనియర్ ఉద్యమకారులు గుంతేటి వీరభద్రమ్ పెళ్ళూరి విజయ్ కుమార్ బాలిన భాస్కరరెడ్డి మల్లెల లక్ష్మీపతిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాంత్ మరణం బడుగు బలహీన వర్గాల ప్రజలకి తీరని లోటు అన్నార.శ్రామిక వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు.ఖమ్మం జిల్లా ఒక గొప్ప నాయకుణ్ణి కోల్పోయిందని కొనియాడారు.

